WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
TV3 CHANNEL
నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, ఏప్రిల్ 2, 2025 | సంపుటి - 21 | సంచిక 195 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు

2






### 400 ఎకరాల భూమి

# ముమ్మాటికి ప్రభుత్వ ఆస్తి

బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందర్నీ తప్పుదోవ పట్టిస్తున్నారు : మంత్రి శ్రీధర్ బాబు

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదు

### ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా సమకూర్చాం

- యూనివర్సిటీ కి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం గుంజుకోలేదు
- గత పాలకులు ఈ స్థలాన్ని కాపాడే విషయాన్ని గాలికొదిలేశారు
- ప్రజలకు సంపద సృష్టించడానికి టీజీఐఐసీకి అప్పగించాం
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, (నినాదం):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయ స్థానంలో పోరాడి విజయం సాధించి తిరిగి ప్రజలకు ఆస్తిగా ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన 534.28 ఎకరాల భూమిని 2024 ఫిబ్రవరి 03న రెవిన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36 లో 191.36 ఎకరాలు

వివరాలు 2లో..

### లెక్కలు తీస్తే బొక్కలు

## విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ..

వివరాలు 2లో..



## ఢిల్లీకి చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ, (నినాదం):**
చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక

2

## నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

### హోంమంత్రి అమిత్ షా వెల్లడి



వివరాలు 2లో..

### హెచ్‌సీయూ భూముల్లో

## కాంగ్రెస్ విధ్వంసం

- ఆ భూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్



వివరాలు 2లో..

**హైదరాబాద్, (నినాదం):**
కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికి వేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని

## హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు

### పలు పార్టీల పిలుపు నేపథ్యంలో అధికారుల చర్యలు



**హైదరాబాద్, (నినాదం):**
హెచ్‌సీయూకు వెళ్తామని ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

### వెన్నాడిన అమెరికా

## టారిఫ్ భయాలు

- భారీ నష్టాలతో ముగిసిన సూచీలు
- 1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ



10

### గుజరాత్ బాణాసంచా

## ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు... అలముకున్న పొగ
- 17మంది మృతి... పలువురికి తీవ్ర గాయాలు



2లో..

### ప్రజలే ముందు...

# తరవాతే మిగతా పనులు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఏపీలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది
- కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు



**బాపట్ల, (నినాదం):**
ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్దిదారుల

వివరాలు 2లో..

## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

- రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్.. రిమాండ్
- పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు



పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు.

వివరాలు 5లో..

### సన్నబియ్యం పంపిణీలో

## తేడారాకుండా చూడాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, (నినాదం):**
సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ

వివరాలు 2లో..

### పేదల ఇండ్ల కూల్చివేతకు


# వెళ్లిన బుల్డోజర్లు

### మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి

- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన

**హైదరాబాద్, (నినాదం):**
అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు.



2

### హామీల అమలులో

## రేవంత్ విఫలం

- ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



2

**హైదరాబాద్, (నినాదం):**
రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం,

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్
- బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం

దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది.




**న్యూఢిల్లీ, (నినాదం):**
ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి

వివరాలు 2లో..

### ఎటిఎం కార్డు సైజులో

## రేషన్ కార్డు

- కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**అమరావతి, (నినాదం):**
ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394

వివరాలు 2లో..

## ఢిల్లీకి చిలీ అధ్యక్షుడు

సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడిరచారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్‌ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు– సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడిరపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు– చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు– చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు–లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.



## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

**న్యూఢిల్లీ, (నినాదం):** 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడిరచారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు– చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు

దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ పార్టీ కూడా ఖండిరచింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరించాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచగచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండిరచారు.

# ప్రజలే ముందు... తరవాతే మిగతా పనులు

సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఅషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిరదన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడిరచారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు–బాటు– ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని..

లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.


# 400 ఎకరాల భూమి
# ముమ్మాటికి ప్రభుత్వ ఆస్తి

**హైదరాబాద్, (నినాదం):**

సర్వేనెంబర్ 37 లో 205.20 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారని భూ బదలాయింపు జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీ రావు ప్రాతినిథ్యం వహించిన ఐఎం జి ఫ్లోరిడాకు చెందిన ఐఎంజి భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారని, ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజి భారత్ కు కేటాయించడాన్ని రద్దు చేశారని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజి భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో WP NO 24781 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఐఎంజి భారత్ వేసిన రిట్ పిటిషన్ పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు న్యాయస్థానంలో మంచి అడ్వకేట్లు నియామకం చేసి ప్రభుత్వపరంగా వాదనలు వినిపించారని వివరించారు. మన వనరులు మనకే కావాలని, ఆస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న ఈ భూమిని ప్రభుత్వానికి తీసుకువచ్చే విషయాన్ని పట్టించుకోకపోగా గాలికి వదిలేశారని విమర్శించారు. కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే మరో రకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్రతోనే న్యాయస్థానంలో గట్టిగా కొట్లాడ లేదన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఉన్న 400 ఎకరాల భూమి రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా యావత్తు మంత్రి మండలి కూర్చొని ఆలోచన చేసి ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి పోనివ్వకుండా ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మంచి న్యాయవాదులను నియామకం చేసి న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామని ఇది ప్రజల విజయమని అన్నారు.ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉండేది కాదా అని వారిని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తి నుంచి తీసుకువచ్చిన భూమిని రాష్ట్ర ప్రజలకు ఆస్తిగా సృష్టించాలని, లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీ కి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీ లో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపనీలు పెట్టడం వల్ల లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయని తద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందన్నారు. అదే తరహాలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో సంపద సృష్టించడం యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దాని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదని వివరించారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్ లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దాని లో భాగంగా మష్రూమ్ రాక్ ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు గైకొనడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించామని చెప్పారు. పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రైవేటు వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసి కాపాడిన ఈ భూమిని ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు వారి మీడియా సంస్థల ద్వారా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టమని ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో నాకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని అందుకు కావలసిన సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అక్కడ చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్తు ఉండాలని మా ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు.

### లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిరదన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, (నినాదం):** కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడిరచారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## హామీల అమలులో రేవంత్ విఫలం

రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు–గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది.

## గుజరాత్ బాణాసంచా
## ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

అహ్మదాబాద్:గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు– చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు– సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.





# సంక్షేమం పేరుతో... దివాళా తీయిస్తే ఎలా !

సంపాదకీయం

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు... రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్దం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకుపోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్టంగా చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు మైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

## 5నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

### ఘనంగా కోయిళ్ ఆళ్వార్ తిరుమంజనం



ఒంటిమిట్ట ఏకశిలానగరంలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 5 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఒంటిమిట్ట ఏకశిలానగరంలో జగదభి రామయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం అవుతోంది. రామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు జరగబోతున్నాయని టీటీడీ అధికారులు ప్రకటించారు.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు భారీగా నిర్వహిస్తున్నామన్నారు. కోదండ రామయ్య బ్రహ్మోత్సవాల ముందు, కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని..అన్నారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కోయిల్ ఆల్వార్ కార్యక్రమం పూర్తి చేశారు.

# హరిత వ్యవసాయం లాభదాయకమేనా ?

ప్రస్తుతం మనదేశ జనాభా సుమారుగా నూట నలభై కోట్లకు పైగానే ఉంది. కానీ అనేక కారణాలవలన పంటభూమి విస్తీర్ణం రోజురోజుకి తగ్గుతూనే ఉంది. దీని వలన ఆహార భద్రతకు ప్రాధాన్యత పెరుగుతోంది. సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరువులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు మూలన పంటల దిగుబడిని ప్రభావితం చేస్తున్నాయి. భూ వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. వ్యవసాయానికి అవసరమైన నీరు లభ్యంకాక పంటలు ఎండిపోతున్నాయి. లోతుగా బోర్లువేయడం వలన భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా వాడడంవలన నేల సారం క్షీణించిపోతుంది. దానితోపాటు పర్యావరణం కలుషితం అవుతుంది. నేల కోత వలన, పంటలను తెగుళ్ళు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయ కార్మికుల సంఖ్య తగ్గడం, వేతనాలు పెరగడం వలన పంట ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండడం లేదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్ హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది.



**గ్రీన్ హౌస్ వ్యవసాయం అంటే ?**

గ్రీన్‌హౌస్ వ్యవసాయం అనేది ఒక వినూత్న వ్యవసాయ నమూనా. స్థిరమైన ఆహార ఉత్పత్తిని సాధించడానికి ఒక సాధనం. నియంత్రిత వాతావరణాన్ని అందించే, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, వ్యాధుల నుండి మొక్కలను రక్షించే మూసివున్న నిర్మాణాలలో (గ్రీన్ హౌస్‌లు) పంటలను పండించడం. ప్రత్యేకంగా తయారుచేసిన ఒక కట్టడంలో పంటలను పండించడం. ఈ కట్టడం సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్ హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశ్యం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం.

**శాస్త్రీయత సూత్రం:**

సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియనే గ్రీన్ హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి, గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పేరుడుతుంది.

**గ్రీన్ హౌస్ వ్యవసాయం ఆవశ్యకత:**

గ్రీన్ హౌస్ వ్యవసాయంలో వాతావరణ పరిస్థితులను (ఉష్ణోగ్రత, తేమ, కాంతి) నియంత్రించడం ద్వారా ఈ నష్టాన్ని తగ్గిస్తుంది. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి అందిస్తుంది. నీటిని సమర్థవంతంగా ఉపయోగించి నీటి కొరతను అధిగమించవచ్చు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం చాలా తక్కువగా వాడడం వలన పండించిన పంటలు నాణ్యంగా ఉంటాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలోనూ, సాధారణ వాతావరణంలో పండించడానికి వీలుకాని విలువైన పంటలను పండించవచ్చు. దీని వలన సంవత్సరం పొడవునా పంటలు అందుబాటులో ఉంటాయి. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్ళు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండిరక్షించవచ్చు.తక్కువభూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

**అనుకూలతలు ప్రతికూలతలు:**

గ్రీన్ హౌస్ వ్యవసాయం ప్రధానంగా అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్ హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్ హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. గ్రీన్ హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణకు అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకు తగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మనదేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్ హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్తు అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారి తీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు, పరిశోధకులు కలిసి పనిచేయాలి.

**మన దేశ పరిస్థితి:**

మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశ వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గ్రీన్ హౌస్ వ్యవసాయ విస్తీర్ణం ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది. అధిక పెట్టుబడి పెట్టడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీని వలన రైతులు పూర్తి స్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్ హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్ళన్నీ అధిగమించాలి. ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు, సబ్సీడు అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా, భారతదేశం గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు.

**భవిష్యత్తు:**

భారతదేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం యొక్క భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం రానున్న రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్ హౌస్ లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు.

**జనక మోహన రావు దుంగ, ఫోన్: 8247045230**

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి

డెన్మార్క్ దేశానికి చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత హాన్స్ క్రిస్టియన్ ఆండర్సన్ 2 ఏప్రిల్ 1805 న జన్మించాడు. ఆయన పుట్టిన రోజైన ఏప్రిల్ 2 ను అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవంగా ఇంటర్నేషనల్ బోర్డ్ ఆన్ బుక్స్ ఫర్ యంగ్ పీపుల్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తోంది.1967 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీర శలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయుప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటి ల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొనబడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉపపురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు




ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండేవారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పిల్లలలో పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

### దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు- కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు

**న్యూ ఢిల్లీ, (నినాదం):**

ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు. జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర



రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

## నేటినుంచి మధురైలె సిపిఎం మహాసభలు

### వేలాదిగా తరలి వెళ్లిన ఎర్రదండు సభ్యులు

**చెన్నై:**

సిపిఎం 24వ అఖిల భారత మహాసభ బుధవారం తమిళనాడులోని మధురైలో ప్రారంభం కానుంది. అంతకుముందే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిని అమరవీరుల స్మారక జాతాలు మంగళవారం మదురైకు చేరుకున్నాయి. అందులో భాగంగానే జాతాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ సింగరవేలర్ స్మారక జాతా చెన్నై నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వెరకు కొనసాగుతోంది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె బాలభారతి జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో వందలాది మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ జాతా ప్రారంభం సందర్భంగా చెన్నై శివార్లలోని తాంబరంలో బహిరంగ సభ జరిగింది. విద్యార్థి అమరవీరులు సోము, సెంబు త్యాగాలను గౌరవించే జాతా తూత్తుకుడి నుండి మధురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి సంపత్ ఈ జాతాకు నాయకత్వం వహించారు. విద్యార్థి సంఘం నేతలు, పార్టీ నాయకుల సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజి భాస్కరన్‌కు జ్యోతిని అందజేశారు. సేలం జైలు అమరవీరుల స్మారక జాతా సేలం సెంట్రల్ జైలు నుండి ప్రారంభమైంది. 1946లో ఉరితీయబడిన నలుగురు యువ వస్త్ర మిల్లు కార్మికుల జ్ఞాపకార్థం కోయంబత్తూరులోని చిన్నియం పలయం అమరవీరుల జాతా మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. మాజీ ఎంపి పిఆర్ నటరాజన్ జ్యోతిని అందజేసిన కార్యక్రమంలో వందలాది మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లా కమిటీ కార్యదర్శి సి పద్మనాభన్, ఇతర నాయకులు హాజరయ్యారు. తిరువయారు యూనియన్ కందియూర్‌లోని వెన్మణి అమరవీరుల స్మారక జాతాకు యూనియన్ కార్యదర్శి ఎ రాజు నాయకత్వం వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చిన్నైతో పాటు పాండియన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలే ముందు.. తరువాతే మిగతాపనులు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఏపీలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది
- కొత్తగొల్లపాలెంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు






**బాపట్ల, ఏప్రిల్1(నినాదం న్యూస్):** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కలషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

**రాజమండ్రి, (నినాదం):** స్థానిక వీఆర్‌ఓ ఫిర్యాదు మేరకు సోషల్ విరీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జ్కెలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడిరది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ విరీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బ్కెకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ ల్కెట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టుంచుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ విరీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌ల్కెట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హొటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ ల్కెట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హొటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బరావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు. నీరసంగా ఉన్నారని కాసేపు రెస్ట్ తీసుకుని వెళ్లాలని సూచించినా కూడా ప్రవీణ్ వినకుండా వెళ్ళిపోయాని నాగార్జున తెలిపారు. సుమారు 35 నిమిషాలపాటు- పాస్టర్ ప్రవీణ్ రామవరప్పాడు రింగు సెంటరులో ఉన్నట్టు గుర్తించారు. మొత్తం సీసీ టీవీ ఫుటేజ్ ను పోలీసులు సేకరించారు.

# వైసీపీ కార్యకర్త హత్య

- బాధిత కుటుంబానికి జగన్ పరామర్శ

**అమరావతి, ఏప్రిల్1(నినాదం న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో గత రెండు రోజుల క్రితం హత్యకు గురైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. లింగమయ్య కుమారుడు మనోహర్ తో ఫోన్లో మాట్లాడారు. తనకు ప్రాణహాని ఉందని జగన్ కి చెప్పిన లింగమయ్య కుమారుడు మనోహర్.. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ఈ వారంలో పాపిరెడ్డిపల్లికి వస్తానని వైఎస్ జగన్ పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్యను మాజీ సీఎం జగన్ తీవ్రంగా ఖండించారు. లింగమయ్యను టీడీపీ నేతలు పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నించినందుకే హత్య చేశారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడం ఆపాలని చెప్పుకొచ్చారు. పోలీసులు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కయ్యారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. లింగమయ్య కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.

# కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

- మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు
- అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని



**మచిలీపట్నం, ఏప్రిల్1(నినాదం న్యూస్):** తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లప్లై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వాపోయారు. అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని.. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లప్లై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది వేధింపులు కేసు మాత్రమే అని.. అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని.. అరెస్ట్ చేయడమే వారి పనిగా మారిపోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్‌ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటు-ంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం పట్టుకున్నా కేసు లేదని అన్నారు. సీజ్ ద గోడౌన్ అన్నా ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, వారిపై పెట్టింది కేవలం సిక్స్‌ఎ కేసు మాత్రమేనని పేర్నినాని స్పష్టం చేశారు.

# పాతకక్షలతో వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పు

**పల్నాడు, ఏప్రిల్1(నినాదం న్యూస్):** పాత కక్షల కారణంగా ఓ మహిళ .. ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఈ ఘటన పల్నాడు జిల్లాలో జరిగింది. గతంలో చిరంజీవి అనే వ్యక్తి తన పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కోసూరు పోలీస్ స్టేషన్లో లక్ష్మీ అనే మహిళ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఆరు నెలల కిందట ఈ విషయంపై పెద్దలు రాజీ కుదిర్చారు. అయినా సరే పాత కక్షలు మనసులో పెట్టుకుని తన భర్త పై పెట్రోల్ పోసి నిప్పు అంటించిందని చిరంజీవి భార్య వాపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాల పాలైన చిరంజీవిని చికిత్స కోసం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి కీ తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు



**విజయవాడ, ఏప్రిల్1(నినాదం న్యూస్):** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు- ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్‌కార్డు

- కేవైసీ ప్రక్రియ ముగిసాక కొత్తకార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




**అమరావతి, ఏప్రిల్1(నినాదం న్యూస్):** ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లప్లై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు- చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు-లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# అజ్ఞాతం వీడిన కాకాణి..



**నెల్లూరు, ఏప్రిల్1(నినాదం న్యూస్):** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎట్టకేలకు అజ్ఞాతం వీడారు. ఈ రోజు విచారణకు హాజరుకావాల్సి నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో మైనింగ్ తవ్వకాల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో కాకాని గోవర్ధన్ రెడ్డిని ఏ4గా చేర్చారు. ఈ మేరకు ఆయన నోటీసులు ఇచ్చేందుకు రెండు సార్లు పోలీసులు ప్రయత్నం చేశారు. నెల్లూరులో ఆయన ఇంటి దగ్గర రాలేకపోవడంతో గోడకు నోటీసులు అంటించారు. విచారణకు హాజరుకావాలని సూచించారు. మరోసారి హైదరాబాద్ వెళ్లి కాకాణి బంధువులకు నోటీసులు అందజేశారు. నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని సూచించారు. అయితే పోలీసుల విచారణకు కాకాణి హాజరుకాలేదు. కానీ మీడియా ముందుకు వచ్చారు. పోలీసులు తనపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. తాను అజ్ఞాతంలోకి వెళ్లలేదని, తాను ఇంట్లోనే ఉన్నానని తెలిపారు. తాను నెల్లూరులో లేని సమయంలో తన ఇంటి గోడకు పోలీసులు నోటీసులు అంటించి వెళ్లారని ఆరోపించారు. బెయిల్ రాకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని మండిపడ్డారు. కేసులను తాను భయపడే వ్యక్తిని కాదని కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. ఆధారాలు చూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతానని చాలెంజ్ చేశారు. పోలీసుల విచారణకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 24 గంటలకు పైన సమయం ఇచ్చి రమ్మంటే వెళ్తానని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# వైద్య వృత్తిలో విలువలు లేకుండాపోయాయి

- మంత్రి సత్యకుమార్ సంచలన వ్యాఖ్యలు



**విజయవాడ, ఏప్రిల్1(నినాదం న్యూస్):** కొన్ని ఆస్పత్రులను చూస్తేనే వామ్మో అనాల్సిన పరిస్థితి వస్తోంది. చిన్న రోగం చూపించుకునేందుకు వెళ్తే మొత్తం దోచేస్తున్నారు. డబ్బులే పరమావధిగా వైద్యం చేస్తున్నారు. జ్వరం వస్తే రక్త పరీక్షలు చేస్తున్నారు. మహిళలకు నార్మల్ డెలివరీ అవకాశం ఉన్నా ఫీజులు బాదేందుకు సీజేరియన్లు చేస్తున్నారు. ఇదంతా తెలిసి కూడా ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారు.. దీంతో కొన్ని ఆస్పత్రులు మరింత చెలరేగిపోతున్నాయి. వైద్యం పేరుతో రోగుల నుంచి డబ్బులు భారీగా దండుకుంటున్నారు. ఈ విషయం మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో పర్యటించిన మంత్రి రాష్ట్రంలో కొన్ని ఆస్పత్రులు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. వైద్యమంటే ప్రస్తుతం వ్యాపారంగా మారిందన్నారు. వైద్య వృత్తిలో విలువలు లేకుండా పోయాయని చెప్పారు. చిన్న రోగానికే స్కానింగ్‌లు తీస్తున్నారని మండిపడ్డారు. నార్మల్ డెలివరీ చేయడం మానేశారని ఆరోపించారు. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కి చుక్కెదురు

- సుప్రీంకోర్టు నోటీసులు



**అమరావతి, ఏప్రిల్1(నినాదం న్యూస్):** వైసీపీ సర్కార్ హయాంలో అగ్నిమాపక శాఖ డైరెక్టర్‌గా ఉన్న సంజయ్ భారీఎత్తున అవినీతి పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయనపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా సంజయ్, ఏ2గా సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, ఏ3గా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థ అధినేతలపై ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. దీంతో సంజయ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో సంజయ్‌కి బెయిల్ ఇవ్వడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రా ద్విసభ్య ధర్మాసనం ఏపీ సర్కార్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రతివాది సంజయ్‌కి ఇవాళ నోటీసులు జారీ చేసింది. కాగా, అగ్నిమాపక శాఖ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు అధికార, నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు సంజయ్‌పై ఆరోపణలు ఉన్నాయి. ట్యాబ్‌ల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారని, అగ్ని మొబైల్ యాప్‌ను తనకు తెలిసిన సంస్థకు కట్టబెట్టారని అభియోగాలు నమోదయ్యాయి. నిబంధనల ఉల్లంఘన, క్రమశిక్షణ రాహిత్యంపై వివరణ ఇవ్వాలని డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ జారీ చేస్తూ సీఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. అభియోగాలపై నెలలోపు వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంజయ్ అధికార దుర్వినియోగంపై విచారణ చేయనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. రాజకీయ ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించింది. వేర్వేరు అభియోగాలపై ఇప్పటికే సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే..ద


# సముద్రంలో పడవ ప్రమాదం..

- ఇంకా దొరకని మత్స్యకారుల ఆచూకీ



**శ్రీకాకుళం, ఏప్రిల్1(నినాదం న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు గల్లంతయ్యారు. వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటకు చెందని నలుగురు మత్స్యకారులు ఈ రోజు తెల్లవారుజామున 4.10కి సముద్రంలోకి వెళ్లారు. కొంత దూరం వెళ్లిన తర్వాత పెద్ద తెప్ప అడ్డురావడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు గల్లంతయ్యారు. మరో సురక్షితంగా బయటకు వచ్చారు. అయితే గల్లంతైన వారు ధన్‌రాజ్, కృష్ణ అని చెబుతున్నారు. ఇప్పటి వరకూ వాళ్లు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గల్లంతైన వారు చనిపోయి ఉంటారని అంచనా వేశారు. వారి కోసం సముద్రంలో మెరైన్ పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష స్పందించారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఉపాధి కోసం సముద్రంలోకి చేపలవేటకు తెల్లవారుజామున వెళ్లి ఉదయం 8 గంటలకల్లా తిరిగి వస్తారని, ధన్ రాజ్, కృష్ణ తిరిగి రాకపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పదో తరగతి సోషల్ పరీక్షపై..
# సందిగ్ధత తొలగించిన ప్రభుత్వం



**అమరావతి, ఏప్రిల్1(నినాదం న్యూస్):** రాష్ట్రంలో పదో తరగతి సోషల్ పరీక్ష యథాతథంగా జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్షనల్ హాలిడే ఇచ్చినంత మాత్రాన పదో తరగతి పరీక్షకు సంబంధం లేదని వెల్లడించింది. మంగళవారం ఉదయం 9.45 నుంచి 12.45 వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులందరూ హాజరుకావాలని ప్రభుత్వం సూచించింది. యథావిధిగా పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని స్పష్టం చేసింది. దీంతో పరీక్షపై విద్యార్థుల్లో నెలకొన్న సందిగ్ధత తొలగిపోయింది. అటు విద్యాశాఖ అధికారులు సైతం స్పందించారు. పదో తరగతి పరీక్ష యథాతథంగా జరుగుతుందని తెలిపారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే మార్చి నెల 31తో పరీక్షలు ముగుస్తాయని ప్రకటించారు. అయితే రంజాన్ సందర్భంగా ఈ రోజు జరగాల్సిన పరీక్షను వాయిదా వేశారు. మంగళవారం నిర్వహిస్తామని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం మంగళవారాన్ని ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడంతో పదో తరగతి సోషల్ పరీక్ష ఉందా లేదా అనే అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో తాజాగా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. మంగళవారం పదో తరగతి సోషల్ పరీక్ష యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేసింది.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ



అల్వాల్, ఏప్రిల్1 (నినాదం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత్రి అని కాషా నాగేష్ కురుమ అన్నారు. మల్కాజిగిరి నరసింహారెడ్డి కాలనీ లోని 161 రేషన్ షాపులో లబ్ధిదారులు షాపు యజమాని కాషా నాగేష్ కురుమ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సోనియా గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు రేషన్ షాపు యజమాని కాషా నగేష్ కురుమ మాట్లాడుతూ ఆహారభద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పంపిణీ చేస్తామని అన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయడం సరికాదు

### -భూముల అమ్మకం వెనక్కి తీసుకోవాలి

### -తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్

**కొడంగల్ ఏప్రిల్ 01 (నినాదం న్యూస్) :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, విద్యార్థి సంఘాల నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేయడం సరికాదని తక్షణమే రిమాండ్ కు తరలించిన అందరినీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు, హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టిన ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని సూచన చేశారు. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే ప్రజ పాలానా? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం వెనక్కి తీసుకోవాలని,రిమాండ్ కు తరలించిన విద్యార్థుల పై కేసులు ఎత్తివేయాలని, లేనియెడల భారీఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## చలివేంద్రం ప్రారంభించిన ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు, ఏఐటియుసి ఆధ్వ ర్యంలో జీడిమెట్ల హమాలి అడ్డా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభో త్సవ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ లతో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో హమాలీ పనులు చేస్తూ జీవనం గడుపుతూ జీడిమెట్ల నర్సాపూర్ ప్రధాన రహదారిపై గత పది సంవత్సరాల నుండి చలివేంద్రం ఏర్పాటు చేసి పాదచారుల దాహాన్ని తీరుస్తు సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతున్న హమాలి కార్మికులందరికీ పేరు పేరునా అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సామాజిక, సేవా, కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు స్వామి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం ఏఐటియుసి సిఐటియు, నాయకులు శ్రీనివాస్ అంజయ్య, హమాలీ సంఘం నాయకులు కే శీను, నరసింహారెడ్డి కరుణాకర్, మహేష్ మల్లారెడ్డి, శేఖర్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి సన్న బియ్యం పంపిణీ



**చేవెళ్ల ఏప్రిల్ 01(నినాదం న్యూస్):-**
అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సన్నబియ్యాన్ని పంపిణీ చేసి, వారి కడుపునింపడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మంగళవారం చేవెళ్ల నియోజవర్గం షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి పామేన నర్సింలు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పామేన భార్గవ్ రామ్ లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యాన్ని పంపిణీ చేసి పేదవాడి కడుపు నింపే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఉపాధ్యక్షులు మధుర మల్లేష్ మాజీ చైర్మన్ మహేందర్ గౌడ్ స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### -జిన్నారం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 1(నినాదం న్యూస్)**
20 ఏండ్లుగా డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, మురుగుకాల్వలు సరిగ్గా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాల సమయంలో వరదనీరు రోడ్డుపై పారుతూ తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉండేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతుండేవారని, జిన్నారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాలాల్ రాజు గౌడ్ పేర్కొన్నారు. స్థానిక మూడు నాలుగు వార్డు ల వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం ఆయన గ్రామ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తిచేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా మురుగునీరు, వరద నీరు వెళ్లేలా చేయాలని సూచించారు. 20 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజేందర్ సింగ్, కుమార్, సీతారాం యాదవ్, నర్సింహ ముదిరాజ్, రఘు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణం ఇందిరా మార్కెట్ లోని రేషన్ షాప్ లో మంగళవారం లబ్ధిదారులకు ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, జేసీ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు సన్న రేషన్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని అన్నారు. ప్రతీ లబ్దిదారుడు సన్న బియ్యాన్ని ఇంట్లో వండుకోవాలని, దాళారులకు అమ్మకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సిడామ్ గణపతి, షబ్బీర్, శరత్ ముదిరాజ్, రేషన్ షాపు డీలర్లు ఉమేష్ బంగ్, లడ్డు బాబు, తూడూరు విజయ్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

**నినాదం ఎఫెక్ట్ :**

## హమ్మయ్య.. గుంతను పుడ్చారు



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**
జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలోని జాతీయ రహదారిపై గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మార్చి 27న నినాదం పత్రికలో 'నోరు తెరుచుకున్న ప్రమాదం.. అదుపు తప్పితే అదే గోతి' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి మంచిర్యాల ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. వాహనదారుల కష్టాలను చూసిన మంచిర్యాల ట్రాఫిక్ హెూంగార్డ్ వెంకటేష్ ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా మంగళవారం గుంతను సిమెంట్ తో పూడ్చడం జరిగింది. రోడ్డు భవనాల శాఖ అధికారులు చేయాల్సిన పనిని ట్రాఫిక్ పోలీసులు చేయడంపై పలువురు ప్రశంసలు కురిపించారు. దీంతో వాహనదారుల రాకపోకలు ఇబ్బంది లేకుండా చేశారు. గుంతను పూడ్చడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ% ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే లక్ష్యం అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం సింగ్ , మాజీ వార్డు సభ్యులు రాజేందర్ సింగ్, కుమార్, సీతారాం యాదవ్, నర్సింహ ముదిరాజ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్వ్యూకు వెళ్లిన యువకుడు అదృశ్యం




**జవహర్ నగర్ ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
ఇంటర్వ్యూ కోసమని ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు .ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడ లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ ప్రాంతంలోని భవాని నగర్ లో శివరాత్రి జ్యోతి భర్త వెంకటేశ్వర్లు ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం తల్లిదండ్రులు స్వగ్రామం జనగామ జిల్లాలోని కిలాషా పూర్ గ్రామంలో ఉంటున్నారు . శివరాత్రి హరీష్ (28) తన అన్న వద్ద ఉంటూ ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. గత నెల మార్చి 31న ఇంటర్వ్యూ ఉందని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం మిత్రుడు రాకేష్ వాహనంపై బయటకు వెళ్లిన హరీష్ ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గుడికి వెళుతూ "బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి"



**చేవెళ్ల ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):-**
గుడికి వెళుతూ బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన సాయికుమార్ తండ్రి నరసింహులు వయసు 38 సంవత్సరాలు కులం ఎరుకలి, తన ఇద్దరు చెల్లెళ్లు దివ్య, దీపికలతో కలిసి మంగళవారం మధ్యాహ్నం దాదాపు 12:30 నిమిషాల సమయంలో తన బైక్ పై శంకర్పల్లిలోని చెందిప్ప దేవాలయానికి వెళుతుండగా మార్గమధ్యలో చేవెళ్ల పరిధిలోని బండారి శ్రీనివాస్ కాలేజ్ దగ్గర బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన గల ఉన్న చెట్టుకు ఢీకొని కిందపడడంతో సాయి కుమార్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి.చెల్లి దివ్య కి స్వల్ప గాయాలవగా వారిని మెరుగైన చికిత్స కోసం చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ కి తరలించారు. సాయికుమార్ తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స పొందుతూ మరణించినట్టు తెలుపగా, ఈ ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్01,(నినాదం న్యూస్):**
ఉప్పల్ నియోజక వర్గం హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజగవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 89,946 కుటుంబాలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. %దీ%ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,జిల్లా ఎస్ టి చైర్మన్ గణేష్ నాయక్, శ్రవణ్ రెడ్డి ,గరిక సుధాకర్ ,డివిజన్ అధ్యక్షులు విజయ్, పేట మురళి ముదిరాజ్ ,శ్రీనివాస్ చారి, ధర్మేందర్ నాయక్ ,బాలయ్య బాబు ,కిషోర్ ,నర్సింహా బిల్లకంటి యాదయ్య ,బొట్టు యాదగిరి ,ఎస్ పి ప్రకాష్ ,అకుల సురేష్ ,నాగ చారి ,సంపత్ ,మల్లయ్య ,కొమరయ్య ,సంపత్ ,ముస్తఫా ,నయీమ్ ,ధనలక్ష్మి ,లక్ష్మి ప్రియా ,జోతి .సంధ్య శిరీష్ ,సిదులు పాల్గొన్నారు.

## సన్నబియ్యానికి డబ్బులు కేంద్రమే ఇస్తుంది



**చెన్నూరు, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నట్టుగా సన్న బియ్యం పథకం రేవంత్ రెడ్డిది, రాష్ట్ర ప్రభుత్వానిది కాదని ఈ పథకానికి సంవత్సరానికి రాష్ట్రంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న నరేంద్ర మోడీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయం నుండి ప్రతి వ్యక్తికి ఐదు కిలోల బియ్యం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని ఆయన అన్నారు.బియ్యం పంపిణీ కార్యక్రమం వడ్ల సేకరణతో ప్రారంభ మవుతుందని వడ్ల సేకరణలో గోనె సంచులు సుతిలీ తాళ్లు ట్రాన్స్పోర్టేషన్ హమాలి మొత్తం కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వడ్లకు చెల్లించాల్సిన మొత్తాన్ని బ్యాంకుల్లో అప్పు రూపంలో తీసుకువస్తుందని అట్టి మొత్తానికి వడ్డీ కూడా భారత ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన అన్నారు ఇంతచేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బియ్యం పంపిణీ తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం శోచనీయమని ఈ విషయం తెలంగాణలోని ప్రతి వ్యక్తికి తెలుసని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరని ఆయన అన్నారు రేషన్ షాపుల్లో రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టడం నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయక పోవడం ముఖ్యమంత్రి అహంకారానికి నిదర్శనమని ఇలాగే అహంకారానికి పోయిన గత ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోయిందని, భవిష్యత్తులో జరిగేది కూడా అదే అని మీరు ఎన్ని కుట్రలు చేసి నా కుడా రానున్నది భాజాపా ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు.


## రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్1,(నినాదం న్యూస్):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిసిఎస్ఓ ఎల్ సుగుణ ఏసీఎస్ఓ టి సంధ్య తో కలిసి ఉప్పల్, నాగోల్ రేషన్ దుకాణాలను సందర్శించారు. సన్న బియ్యం సరఫరా జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. బియ్యం పంపిణి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సన్న బియ్యం ఇవ్వడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. రామంతాపూర్ ఎంఎల్ఎస్ పాయింట్ ను సందర్శించి స్టేజ్ 2 కదలికలు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆదేశాలు చేశారు.

## రోడ్డు ఆక్రమణపై ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనరసయ్య



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
మండల కేంద్రం నడిబొడ్డున గ్రామంలోకి వెళ్లి సిసి రోడ్డును స్థానిక కాంట్రాక్టర్ ముత్తర్ భాష ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందే.. వీళ్ళు నిర్మించి ప్రజల రోడ్డును ఆక్రమించడంతో కాంగ్రెస్ పార్టీ వాస్తవాలతో తీర్పు చెప్పడంతో ముక్తార్ భాష ఆదివాసి నాయకులను, తుడుం దెబ్బ నాయకులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం ప్రజలకు అవసరమైన రోడ్డు నాక్రమించుకోవడం పత్రికల్లో ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఆక్రమణకు గురైన రోడ్డు సమస్య పరిష్కారానికి మూడో తారీకు గురువారం మండల కేంద్రంలోని ప్రజా సమక్షంలో వాస్తవంగా రోడ్డు ఉన్నదా లేదా అనేది స్థానిక ప్రజలే నిర్ణయితలుగా చెప్పాలని పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా స్థానిక ప్రజలందరూ తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, ముత్తిలింగం, మహమ్మద్ అతాహర్, శ్రీనివాస్, బుర్ర వెంకన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారింటికి సన్న బియ్యం చేరాలనేదే ప్రభుత్వ సంకల్పం

### -కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు యాదవ్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి,మచ్చ వెంకట నరసయ్య, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్,మండల నాయకులు గడ్డం జోగి రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి,కొన్నే సోమయ్య, జూనియర్ రేవంత్ కొమురయ్య, సూత్రపు వెంకన్న,డీలర్ కొన్నే మమత,మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు, వన్యప్రాణులకు హాని కలిగించే ప్రభుత్వ చర్యలను అడ్డుకుంటాం

**- రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస రెడ్డి**





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1( నినాదం న్యూస్):** ప్రజాపాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా అని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. యూనివర్సిటిలో పనులు వెంటనే ఆపాలి లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకునేందుకు మంగళవారం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులు వారికి అండగా నిలబడి సంఘీభావం తెలిపేందుకు వచ్చే అవకాశం ఉందని,వారిని ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వారి ఎక్కడ పనులు ఆపేస్తారో భూముల వేలం ఎక్కడ ఆగిపోతుందేమోనన్న భయంతో నేడు అందరినీ హౌస్ అరెస్టులు,ఎక్కడికక్కడ నిర్బంధించి ఎటూ కదలనివ్వకుండా ఏ పని చేసుకొనివ్వకుండా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డిని గోపనపల్లిలోని నివాసంలో నిర్బంధించడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 1974లో 2300 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు ఇవ్వడం జరిగిందని, తరవాతి ప్రభుత్వాలు కొంత భూములను ఐ.ఎస్.బి, ట్రిపుల్ ఐటీ, స్టేడియం,బస్ డిపో, జీహెచ్ఎంసీ కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయం ఇలా కొన్నిటికి కేటాయించడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో ఒక స్పోర్ట్స్ సంస్థకు 400 ఎకరాలు కేటాయించగా వాటిని వారు వినియోగించుకొని పక్షంలో తిరిగి ప్రభుత్వం అధీనం చేసుకుందని,ఎన్నో సార్లు యూనివర్సిటీ వారు రిజిస్టర్ చేసుకోవాలని చూసిన ప్రభుత్వం నుండి సరైన స్పందన లేక ఆగిపోయిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో ఇందిరా గాంధీ కేటాయించిన భూములను యూనివర్సిటీకి కనీస సమాచారం లేకుండా వేలం వేసేందుకు సిద్ధమై జేసీబీ లతో చెట్లు తొలగించి భూమి చదును చేసే కార్యక్రమం చేపట్టడం ఈ ప్రభుత్వ దివాలుకొరుతనానికి నిదర్శనమన్నారు. ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ,వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం అని కొనియాడారు, ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను పార్టీ తరఫున అడుగుతున్నం...రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు గచ్చిబౌలి, భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి,పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే, భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది,ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నదని,ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలిందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది, రేవంత్ రెడ్డికి ఆస్తులు అమ్మడం,అప్పులు చేయడం అనే ఎజెండాతో పని చేస్తున్నదని,ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం నిర్మిస్తామని ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని దుయ్యబట్టారు. 45 వేల ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నదన్నారు. అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలు, అక్కడ ఉన్న వన్య ప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా, హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపైన పర్యావరణహితం కోసం ప్రజా ప్రయోజన వాజ్యం వేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల కన్నా ముందే అరాచకంగా వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరం అన్నారు. రాహుల్ గాంధీ గతంలో ముంబై ఆరాయి అడవులపైన జాతీయ స్థాయిలో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో హస్దేయో అడవులను ఇతరులకు కేటాయించకుండా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ రోజు హైదరాబాద్ భవిష్యత్తును,పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రభుత్వం పణంగా పెడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా రాహుల్ గాంధీ..? కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, పర్యావరణం,వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా..అని నిలదీశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడి మరీ అక్కడున్న భూముల పైన కన్ను వేశాడని అందుకే పిల్లలు, పర్యావరణం, సెంట్రల్ యూనివర్సిటీ ఏమైనా సరే ఆ భూములు వదిలిపెట్టనని ఈ రోజు అరాచకంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. బీజేపీ పార్టీ తరఫున సెంట్రల్ యూనివర్సిటీకి రావాలని అనేకమంది అడుగుతున్న,విద్యార్థుల ఆందోళనను రాజకీయం చేస్తాడని మా పార్టీ తరఫున ఇప్పటిదాకా నేరుగా అక్కడికి పోలేదని,ఈ అంశాన్ని సరైన వేదికలపైన లేవనెత్తుతామన్నారు. ప్రజాక్షేత్రంలో కూడా రేవంత్ రెడ్డిని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం,ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా స్థలాలు ఉండవు అంటూ చెప్పింది రేవంత్ రెడ్డి కాదా.. మరిప్పుడు అవన్నీ ఏమయ్యాయి రేవంత్ రెడ్డి అని వారు మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని,ఆడపిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదో అర్థం కావట్లేదన్నారు, విద్యార్థులకు బీజేపీ పార్టీ తరఫున భరోసా ఇచ్చామని మా పార్టీ తరఫున మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి మా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి భూములు వేలం పనులు ఆపాలని మెమొరాండం ఇవ్వడం జరిగిందన్నారు. భూముల వేలం అడ్డుకుని తీరుతాం అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కాల్వలోకి దూసుకువెళ్లిన ఆటో



**కోదాడ/మునగాల,ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని బారకత్ గూడెం గ్రామ సమీపంలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కాలువలో ఆటో బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది . ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం, మోతే మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బొంతు వీరన్న అనే ఆటో డ్రైవర్ తన తమ్ముడి భార్య భవాని ముగ్గురు పిల్లల్ని తన ఆటోలో ఎక్కించుకొని తుమ్మలపల్లి నుండి కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో బరాకతి గూడెం గ్రామ సమీపంలోని ముక్త్యాల బ్రాంచ్ కాలువ వద్దకు రాగానే కాలువ కట్ట పక్కనుండి మరొక ఆటో వేగంగా వీరన్న ఆటో మీదికి దూసుకు రాగా, వీరన్న ఒక్కసారి కంగారుపడి తన ఆటోను పక్కకు తప్పించేందుకు ప్రయత్నించగా, అదుపు తప్పిన ఆటో జారి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్ వీరన్నకు అతని తమ్ముడు భార్యకు ముగ్గురు పిల్లలకు స్వల్ప గాయాలు కాగా, కృష్ణానగర్ గ్రామానికి చెందిన కుమ్మరి జమునకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న మునగాల ఏఎస్ఐ శ్రీని వాసరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## జాతరలో డప్పు కొడుతూ మాజీ సర్పంచ్

**ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని వేడుకోలు**



**కడప ,జ్యోతి న్యూస్ :** యర్రగుంట్ల మండల పరిధిలో గల కలమల్ల గ్రామం మాజీ సర్పంచ్ నారాయణ ను ఆదుకోవాలని ఆయన కన్నీటి పర్యటమయ్యారు. 2013 లో కలమల్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన నారాయణ చిల్లిగవ్వ కూడా ఆశించకుండా ప్రజలకు సేవలు అందించాడని ఇప్పుడు కుటుంబం గడవడం కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని తనను ఆదుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వానికి నారాయణ విజ్ఞప్తి చేశాడు. ఈనెల 30వ తేదీ పెద్దమ్మ జాతర లో తప్పెట్లు కొట్టుకుంటూ తిరుగుతున్న నారాయణని చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. మాజీ సర్పంచ్ నారాయణ చాలా మంచివాడని ఆయన హయాంలో గ్రామం బాగా అభివృద్ధి చెందిందని వారు గుర్తు చేసుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని నారాయణ వేడుకుంటున్నాడు.

## అక్రమ కేసులకు భయపడం బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్



**చెన్నూర్ ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** చెన్నూర్ లో 17 మంది బి ఆర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టారని నాయకులు బీ ఆర్ఎస్ నాయకుడు రాజ రమేష్ తెలిపారు. మంగళవారం కోర్టు హాజరైన తదనంతరం రాజా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను 6 గ్యారంటీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన వారిని మోసం చేస్తున్నారని గళ మెత్తి ధర్నా చేస్తే ప్రశ్నించే గొంతుకలు అణిచివేయాలని సి ఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా చేసిన వాగ్దానాలను ప్రజలకు బేషరతుగా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసేంతవరకు కచ్చితంగా అడుగడుగున వెంబడిస్తామని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల పక్షాన కోట్లాడుతూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులకు రామ్ లాల్ గిల్డా, నవాజ్ భాయ్, సాధనబోయిన కృష్ణ, మల్లెల దామోదర్, మంత్రి బాబు, మోతే తిరుపతి, ఐతే సురేష్ రెడ్డి, పెద్దపోలు సాంబ గౌడ్ రెవెల్లి మహేష్, మెడ సురేష్ రెడ్డి, బుర్ర రాకేష్ గౌడ్, షఫీ, కొప్పుల రవీందర్, భోగె భారతి, కొండపర్తి వెంకట రాజం కోర్టులో హాజరు అయ్యారు...

## గుండెపోటుతో అంగన్వాడి టీచర్ మృతి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** గుండెపోటుతో అంగన్వాడి టీచర్ మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలలోని శ్రీ శ్రీ నగర్‌కు చెందిన దుర్గం వజ్రమ్మ (46), అంగన్వాడి టీచర్ టీచర్. ఆమె గత 20 సంవత్సరాల క్రితం భర్తను వదిలేసి ఒంటరిగా ఉంటుంది. అంతేకాక ఆమె మానసిక స్థితి సరిగా లేక తన కుటుంబ సభ్యులను కూడా సరిగా గుర్తించక పోయేది. ఎప్పట్లాగే మార్చి 29న రోజున ఉదయం డ్యూటీకి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చింది. మరుసటి రోజు ఆదివారం రోజు ఉదయం వజ్రమ్మ ఇంటి వాకిలి ఊడుస్తూ కనిపించింది. మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో వజ్రమ్మ ఇంటి నుండి దుర్వాసన రావడంతో వెనకాల నివసిస్తున్న వారు అటువైపున చూడగా వజ్రమ్మ తన ఇంట్లో డోర్లు వేసుకొని ఉండడంతో కిటికీల నుండి చూడడంతో బెడ్ పైన చనిపోయి ఉంది. శరీరం ఉబ్బి దుర్వాసన వస్తుండంతో, ఆ తర్వాత ఇంటి వెనక వారు మృతురాలి తల్లికి సమాచారం అందించడంతో వారు వచ్చి కిటికీ ల నుండి చూడగా మృతురాలు చనిపోయి ఉన్నది. మృతురాలు గుండెపోటుతో చనిపోయి ఉండొచ్చు అని, రెండు రోజులు మృతురాలిని ఎవరు చూడకపోవడంతో లోపలే చనిపోయి శరీరం ఉబ్బి దుర్వాసన రావడం జరిగిందని మృతురాలు తల్లి దుర్గం మల్లమ్మ మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సత్తయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## హెచ్‌సియు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

- **వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు, సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించండి**
- **సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ ఒకటి (నినాదం న్యూస్ ):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకులపై, సిపిఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. గత కొన్ని రోజులుగా పోలీసులు సిపిఎంపార్టీ కార్యకర్తలను, నాయ కులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. సిపిఎం కార్యకర్తలను టార్గెట్ చేసుకొని అక్రమ అరెస్టులు చేయడంలో అర్థం లేదన్నారు. పార్టీ పిలుపులు లేకున్నా కూడా అరెస్టులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.

రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయాలను, విద్యా వ్యవస్థలను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ప్రభుత్వ విధా నాలను తప్పుపట్టారు . యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టకుండా, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారనిఅన్నారు. సోమవారం అకస్మాత్తుగా పెద్దఎత్తున పోలీసు బలగాలు మొహరింపచేసి హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాం పస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని దుయ్య బట్టారు . ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రకృతి పర్యావరణంకు ఎంతగానో దోహదపడుతున్న వందల ఎకరాల యూనివర్సిటీ స్థలాన్ని అమ్మొద్దని ప్రశ్నిస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములను కాపాడుటకు పోరాటం చేస్తున్న విద్యార్థులను కర్కశంగా ఈడ్చుకు వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని, ప్రభుత్వ దమరుకాండను సిపిఎం నేతలు విమర్శించారు. మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అభ్యంతరకరం, అప్రజాస్వామికమని, దీనిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 2న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని వర్గాల ప్రజలను కీలుకాని లక్ష్మణ్ కోరారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు 14 వరకు పెంపు

**- అర్హులైన ప్రతి ఒక్కరూ రాజు యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్**

**చేవెళ్ల ఏప్రిల్01(నినాదం న్యూస్):** నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 14 వరకు ప్రభుత్వం పొడిగించిందని శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారి వెంకయ్య గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 17 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని చెప్పారు. దరఖాస్తు కోసం రేషన్ కార్డులు లేని వాళ్లకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించిందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ



**భీమదేవరపల్లి ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ప్రతినెల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసేందుకు ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం రోజు చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మంగళపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ బాషా, బొల్లి సుమన్‌ల ఆధ్వర్యంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పార్నంది వెంకటయ్య, పెద్దవేని కొమరయ్య, గోనెల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరె బాబు, దప్పు శ్రీనివాస్, పోల్సాని గోపాలరావు, వేమునూరు సంపత్, మండల ఎస్టీ సెల్ నాయకురాలు బాదావత్,కళావతి, పెద్దవేని వసంత, బోనగిరి లత, వేమునూరి వీరయ్య, పార్నంది అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు

**- మండల అధ్యక్షులు పాయం నరసింహారావు**



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** వంద రోజుల్లో అమలు చేస్తామని 15 నెలలు గడిచిపోయిన వాగ్దానాలు నెరవేర్చలేదు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పణ.. ఆళ్ళపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేంద్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్‌గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆనాడు సీఎల్పీ లీడర్ గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అమలుగాని 6 గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి 15 నెలల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై రతీస్ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి. షేక్ బాబా, మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఊకే భద్రం, ప్రచార కార్యదర్శులు గుమ్మడి నరసింహారావు. నరేడ్ల ప్రవీణ్. కోశాధికారి.యండి అదమ్. కోపరేటివ్ చైర్మన్ గొగ్గెల రామయ్య, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి. మాజీ జెడ్పిటిసి. కొమరం హనుమంతరావు. మాజీ కార్యదర్శి సయ్యద్ ఆరిఫ్, సర్పంచులు కొమరం శంకర్ బాబు, పాయం వెంకట్ నారాయణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, మండల నాయకులు గొగ్గెల లక్ష్మయ్య, తాటి నాగేశ్వరరావు, గొగ్గెల పాపారావు, కిషోర్ బాబు, సుధాకర్, బాబురావు, బాబు, ఊకే రామయ్య, రవి, రమేష్, పాల్గొన్నారు.


## రోడ్డు ఆక్రమణపై ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనరసయ్య**



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** మండల కేంద్రం నడిబొడ్డున గ్రామంలోకి వెళ్లి సిసి రోడ్డును స్థానిక కాంట్రాక్టర్ ముత్తర్ భాష ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందే.. వీళ్ళు నిర్మించి ప్రజల రోడ్డును ఆక్రమించడంతో కాంగ్రెస్ పార్టీ వాస్తవాలతో తీర్పు చెప్పడంతో ముక్తార్ భాష ఆదివాసి నాయకులను, తుడుం దెబ్బ నాయకులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం ప్రజలకు అవసరమైన రోడ్డు నాక్రమించుకోవడం పత్రికల్లో ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఆక్రమణకు గురైన రోడ్డు సమస్య పరిష్కారానికి మూడో తారీకు గురువారం మండల కేంద్రంలోని ప్రజా సమక్షంలో వాస్తవంగా రోడ్డు ఉన్నదా లేదా అనేది స్థానిక ప్రజలే నిర్ణయితలుగా చెప్పాలని పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా స్థానిక ప్రజలందరూ తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, ముత్తిలింగం, మహమ్మద్ అతాహర్, శ్రీనివాస్, బుర్ర వెంకన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**చేవెళ్ల ఏప్రిల్ 01(నినాదం న్యూస్):** ఇటీవల నూతనంగా ఎన్నికైన చేవెళ్ల కోర్ట్ బార్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, నూతన కార్యవర్గం బాధ్యతలను మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో బాధ్యతలను స్వీకరించారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, నర్సింలు, జాయింట్ సెక్రటరీగా యాదగిరి గౌడ్, ట్రెజరర్ గా రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్‌గా మల్లేశం, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డి, లేడీ రిప్రెసెంటివ్ గా గీతా వనజాక్షి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యాదయ్య, ప్రదీప్ రెడ్డి, ప్రకాశం, శివరాజ్ గౌడ్, రవీందర్ లకు ఎలక్షన్ అధికారులు రవిశంకర్ గౌడ్ , పాండురంగారెడ్డి బాధ్యతలు అప్పగించారు.

## హుజురాబాద్‌లో బీసీ ఆజాది రిలే నిరాహార దీక్షలు

**బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్**

**కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్**



**జమ్మికుంట, ఏప్రిల్ 1, (నినాదం న్యూస్):** బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా పట్టణంలోని రిలే నిరాహార దీక్షలు బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా కుల గణన తెలంగాణ ఆసంబ్లీ అమోదించిన బీసీలకి 42% శాతం వాటాని పార్లమెంట్ లో అమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలి అని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మన జిల్లా ముద్దుబిడ్డ బీసి ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ బీసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో 42%శాతం వాటా కొరకు మన తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసింది. అట్టి తీర్మానాన్ని ఆమోదింప చేసి 9 వ షెడ్యూల్లో చేర్పించి, మన మన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంజయ్ కుమార్ ఆమరణ దీక్ష చేపడు తున్నారు. కావున బీసిలు పాలుపంచుకువాలి అని కావున గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి బీసీ బిడ్డ నడుంబిగించిఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఆజాది ఫెడరేషన్ నుండిప్రత్యేక ధన్యవాదములు

ఈరోజు రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు ఎంత మంది ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారా, ఒకసారి మనం ఆలోచిద్దాం ఎందుకంటే స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలు అగ్ర కులాల లీడర్ కింద జెండాలు పట్టడమే తప్ప ఎమ్మెల్యేలుగా ముఖ్యమంత్రిగా అవ్వడం లేదు.? ఎంత మంది ఉన్న మనం ఎందుకు రాష్టాన్ని పాలించలేము? 10% ఉన్న అగ్ర కుల నాయకులు పలిస్తున్న రాష్టాలో బీసీలు అందరం మార్పు కావాలి మన వాటా మన ఓటు నినాదంతో బహుజన రాజ్యం రావాలి.

రిలే నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిందం సునీత, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు రేవంత్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సూదన్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రాష్ట్ర మహిళా నాయకురాలు బింగి రాణి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి జినుకల లక్ష్మణ రావు పటేల్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిదురాల సతీష్ , బీసి ఆజాద్ ఫెడరేషన్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో రెండేళ్ల జైలు శిక్ష 10 లక్షల జరిమానా విధించిన చెన్నూరు కోర్ట్

చెన్నూరు, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్): చెన్నూరు కోర్టులో కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ వేసిన చెక్కు బౌన్సు కేసు సెక్షన్138 ఎన్ఐ యాక్ట్ ప్రకారం నేరం రుజువు కావడంతో, బుద్దారం గ్రామానికి చెందిన ముద్దాయి అలం సత్తయ్య,కి అండర్ సెక్షన్ 255 (2) సిఆర్‌పిసిప్రకారంరెండుసంవత్సరాల జైలు శిక్ష,పది లక్షల నష్ట పరిహారంచెల్లించాలనిచెన్నూరు జుడిషల్ మెజిస్ట్రేట్ పి.రవి తీర్పును వెల్లడించారు.

# సన్నం బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన మంత్రి

- రాష్ట్రవ్యాప్తంగా 17263 రేషన్ షాప్‌లలో ప్రారంభం
- నూతన రేషన్ కార్డు ఇచ్చేకార్యక్రమం జరుగుతోంది
- కరీంనగర్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో ప్రారంభించిన
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్, ఏప్రిల్1 (నినాదం న్యూస్) :** తెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలంగాణ వ్యాప్తంగ దాదాపు 17263 రేషన్ దుకాణలాలో 2 లక్షల 91 వేల రేషన్ కార్డు లకు దాదాపు లక్ష91 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిని కార్యక్రమానికిని ఈరోజు మీ అందరి సమక్షంలో ప్రారంభం చేసుకుంటునందుకు మీ అందరి కి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.దేశంలో ఎ రాష్ట్రంలో లేని విధంగ ఈరోజు సన్న బియ్యం పంపిణీ ప్రతి పేదవాడికి తినడానికీ సరిపోయే విధంగ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమానికి ఈరోజు ప్రారంభం చేస్తున్నాం. ఉగాది పండుగ పూట మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం ప్రారంభం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17263 రేషన్ షాప్ లాలో ప్రారంభం అవుతుంది.ఈ ప్రభుత్వానికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దన్యవాదాలు తెలుపుదాం.పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసి బస్సు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.దాదాపు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం..సన్న వడ్లు రైతులకు 500 బోనస్ , మహిళా సంఘాలకు వడ్డీలేని లేని రుణాలు చేశాం. అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం. నూతన రేషన్ కార్డు ఇచ్చేకార్యక్రమం జరుగుతోంది.దొడ్డు బియ్యం వస్తె దానిని తీసుకొని పరిస్థితి ఉండేది.రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు స్కీమ్స్ ఉపయోగించుకోండి 50 వేల వరకు ఫ్రీ 4 లక్షలకు 70 శాతం సబ్సిడీ ఇస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి మీ అందరి ఆశీర్వాదం తో అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తాం..సన్న బియ్యం పంపిణీ అందరూ ఉపయోగించుకొని బాగుండాల న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, డ్యూపిటి కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, మాజీ కార్పొరేటర్స్ ఆకుల ప్రకాష్, నేతికుంట యాదయ్య, పద్మకర్ రెడ్డి, మహిళ నాయకురాలు సత్య ప్రసన్న రెడ్డి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ముక్క భాస్కర్, నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో పేదల కడుపు నిండాలి

- ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్
- రేషన్ షాప్ వద్ద స్వీట్స్ పంపిణీ



**జమ్మికుంట, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేదల కళ్ళల్లో ఆనందం కనబడుతుందని పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం శుభ సూచకమని ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల రేషన్ షాప్ వద్ద బియ్యం పథకాన్ని ప్రారంభించిన నరేష్ గౌడ్ లబ్ధిదారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం రేషన్ డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ, ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేర్చుకుంటూ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో పేదల కడుపు నిండుతుందని రేషన్ బియ్యం పక్కదారి పట్టే బాధ తప్పుతుందని ప్రతి లబ్ధిదారులు బియ్యాన్ని తీసుకొని వెళ్లి వండుకుని తినాలని అమ్ముకోకూడదని వారికి సూచించారు.

## రేషన్ కార్డుల జారీలో ప్రొటోకాల్ పాటించాలి



**మల్యాల ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేస్తున్న కొత్త రేషన్ కార్డు లో ముఖ్యమంత్రి ఫోటోతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ను కూడా ముద్రించాలని బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో మూడు కోట్ల 50 లక్షల మందికి ఉచితంగా ప్రతి నెల ఒక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రోటోకాల్ ప్రకారం ప్రధాని మోడీ ఫోటో కూడా కచ్చితంగా రేషన్ కార్డులో ముద్రించాలని నేడు గ్రామాల్లో జరుగు తున్న అభివృద్ధి పనులలో కేంద్ర వాటా 90శాతం ఉందని వీటిని రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి పనులు చేపడుతున్నట్టు చెప్పుకోవడం సరి కాదని అన్నారు.ప్రభుత్వ కార్యాల యాల్లో తప్పనిసరిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధాని ఫోటో కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్1 (నినాదం న్యూస్) :** గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలలో ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వలన గత ఎన్నికలలో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వా నికి సరైన గుణపాఠం చెప్పి గద్దింపడం జరిగిందనీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు పరచకుండా ప్రజలను మభ్య పెడు తుందనీ దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 6 గ్యారంటీల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతను, నిరుద్యోగులను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రైతులకు రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ , కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది. ఉగాదికి రైతు భరోసా,రైతు బంధు ఇస్తానని రేవంత్ రెడ్డి మరోసారి మాట తప్పాడని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరుచున్నానన్నారు. ఇచ్చిన హామీల అమలులో పొంతన లేకుండా కాంగ్రెస్ నాయకులు తోచిన విధంగా మాట్లాడుతూ, ప్రజలను, రైతులను కన్ఫ్యూషన్ లోకి నెట్టుతున్నారు. అనుమానాలను నివృత్తి చేసే బాధ్యత మంత్రులకు, కాంగ్రెస్ నాయకులకు లేదా అని ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ ఆర్ ఎస్ ను పూర్తిగా రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు 25% రాయితీ ఇస్తామంటున్నారు ఇది ఎంతవరకు సబబు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలను గాలికి వదిలేసి కేసీఆర్ వాడిన భాషను రేవంత్ రెడ్డి రిపీట్ చేయడం సరికాదన్నారు. హెచ్ సి యు భూములు విక్రయించడానికి నిరసిస్తున్న విద్యార్థుల పైన ప్రభుత్వం విచక్షణా రహితంగా లాఠీ చార్జ్ చేయడాన్నీ విద్యార్థుల అక్రమ అరెస్టులను తెలుగుదేశం పార్టీ ఖండిస్తూ, విద్యార్థుల పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక విజయం

- పేదవాడి కడుపు నింపడానికె సన్నబియ్యం పథకం
- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ముందంజ
- సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** వరి వేస్తే ఉరి అని చెప్పిన మాటల నుండి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తీసుకువచ్చామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు ఇళ్ళందకుంట మండల పరిధిలోని టేకుర్తి,రాచపల్లి,సిరిసేడు గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని,ధనిక,పేద తేడాలేకుండా ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు.పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు. మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.సన్న బియ్యం లాంటి పథకాన్ని అమలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కార్యకర్త కుటుంబానికి పరామర్శ..**

ఇళ్ళందకుంట మండల పరిధిలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మర్రి తిరుపతి రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబానికి భరోసా కల్పించి అండగా ఉంటామని అన్నారు.

# పేదల కడుపు నింపడానికి సన్న బియ్యం పంపిణీ

- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విలాసాగర్ గ్రామస్తులు



**జమ్మికుంట, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తూ వారి కడుపు నింపడానికి ఒక మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విలాసాగర్ గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన తాజా మాజీ ఉపసర్పంచ్ సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాచపల్లి సమ్మయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరే శివ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు గతంలో ప్రకటించిన ఆరు పథకాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల కోసం తీసుకువస్తుందని అందులో భాగంగా పేదల కడుపు నింపడానికి సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందించడం శుభ సూచకమని వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకంలో వస్తున్న బియ్యాన్ని ప్రజలు కడుపునిండా తినాలని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. పేదల ఆకలి తెలిసిన ముఖ్యమంత్రి బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ ఏర్పాటు చేశారని రేషన్ షాపుల ద్వారా అందించి సన్నబియ్యాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ వేల్పుల రఘుపతి పోతరవేన సంపత్ ఎండి రఫీ బిట్ల అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వ లక్ష్యం

- ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి



**జమ్మికుంట, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని ముఖ్యంగా పేదలకు అందించే బియ్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ 1 నుండి సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందించడం గొప్ప విజయమని జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తో కలిసి వారు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రజలు ఇచ్చే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందని వారు అన్నారు. ఇకనుండి అక్రమ రేషన్ బియ్యం తంతా కనుమరుగు కానున్నదని ప్రతి లబ్ధిదారుడు తనకు వచ్చిన సన్నబియ్యాన్ని కడుపునిండా తినవచ్చునని అందుకే ప్రభుత్వం ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎవరైనా సరే బియ్యాన్ని అమ్ముకోకుండా వండుకొని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు దేశిని రాధా సదానందం ఎలగందుల స్వరూప శ్రీహరి తోపాటు పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ డీలర్ ఉన్నారు

# గంగుల ప్రజలను తప్పుదోవ పట్టిచ్చే ప్రయత్నం మానుకో

- మానేర్ డ్యాంలో జూలై నెల వరకు సరిపోయేంత నీరు ఉంచుతాం
- సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్) :** గతంలో మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్ కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా ఉండి పట్టించుకోని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 తారీఖు వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు.మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్ కు తరలిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతి పక్షాలు తట్టుకోలేకపోతున్నాయని గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు సంపాదించారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ విలేఖరుల సమావేశంలో దన్న సింగ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,దండి రవీందర్,కీర్తి కుమార్,ఆస్తాపురం రమేష్,జూపాక సుదర్శన్,ఉప్పరి అజయ్,సాయిరాం, మాసుం ఖాన్, బషీర్,ఇమామ్, ఆంజనేయులు, యనమల మంజుల,హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల అమ్మకం హేయమైన చర్య..

- యూనివర్సిటీ భూములు అమ్మితే మరో పోరాటం తప్పదు
- జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్



**జమ్మికుంట, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వ విద్యాయా లు క్రియాశీలక పాత్ర పోషించాయని విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగులకు ,ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని విశ్వవిద్యాల భూములను, ఇంటర్,డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. యూనివర్సిటీ భూముల జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందేనని ఆయన హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ అనుకుంటూనే విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడని విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి ఆలోచిస్తున్నాడని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని ఈ సందర్భంగా వారు గుర్తు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ కే కేటాయించాలని ఈ విషయంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.

## వ్యాయామ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని అభినందించిన అల్ఫోర్స్ డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్) :** వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పాటునందిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యాయామ ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎనలేనిదని వారి ద్వారా సమాజంలో క్రీడాభివృద్ధి జరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులను వివిధ రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దడానికి వారు చేసే అటువంటి కృషి చాలా ప్రశంసనీయమైనదని కొనియాడుతూ వారికి అన్ని రకాలుగా వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్ లను ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమా విద్య ఉపాధ్యాయులు గిన్నె లక్ష్మణ్, నరసయ్య, బన్సీలాల్ , పోతన శ్రీనివాస్, వీరన్న, ఎస్. రమేష్, హరికిషన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికై తమవంతు చేయూత అందిస్తామని మరియు అల్ఫోర్స్ విద్యా సంస్థల లాంటి వారి ప్రోత్సాహంతో కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి వన్నె తెస్తామని చెప్పారు.

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్,ఆర్ఐ లు కనుకరాజ్,వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి,డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన వర్శిటీకి.. లా కాలేజీని మంజూరు చేయండి

- వర్శిటీ వీసీ, మాజీ మేయర్‌లతో కలిసి అరగంటకుపైగా న్యాయశాఖ మంత్రితో భేటీ
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
- కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్‌కు బండి సంజయ్ వినతి



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్) :** కరీంనగర్ లోని శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కోరారు. శాతవాహన వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావులతో కలిసి బండి సంజయ్ ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అరగంటకుపైగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు.శాతవాహన వర్శిటీ పరిధిలో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలో విజప్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్చువల్ ద్వారా తనిఖీ నిర్వహించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివరణలతో కూడిన నివేదిక కోరిందని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపామని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మూడేళ్ల లా కోర్సుకు అనుమతి ఇవ్వాలని విజప్తి చేశారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అందుకు అనుగుణంగా శాతవాహన వర్శిటీకి అనుబంధంగా సాధ్యమైనంత తొందర్లో లా కాలేజీకి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే రాబోయే విద్యా సంవత్సరం.2025-26 నుండే లా కాలేజీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు.




# పుచ్చపండు.. పోషకాలు మెండు

- ఆరోగ్య సంరక్షణి
- పోషకాలు పుష్కలం
- వేసవిలో ఉపశమనం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వేసవి వచ్చిందంటే చాలు.. వేడి తాపాన్ని తట్టుకునేందుకు జనం నానా అవస్థలు పడుతుంటారు. ఉపశమనం కోసం చల్లని పానీయాల వైపు పరుగెడుతుంటారు. ఎండాకాలంలో ఇతర పండ్లకు భారీ గిరాకీ ఉంటున్నా.. పుచ్చ పండుకు మాత్రం భలే డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే పుచ్చపండు అత్యధిక పోషక విలువలతో పాటు నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇతర పండ్లను పోల్చి చూస్తే ఈ పండుతో దాహం త్వరగా తీరుతుంది. శరీరానికి శక్తినిచ్చే గుణంతో పాటు వేడిని తగ్గించే లక్షణం కూడా దీంట్లో ఉంటుంది.

**ఆరోగ్య సంరక్షిణి..!**
పుచ్చపండులో ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యూరీజ్ ఎంజైమ్ అధికంగా ఉంటుంది. దీని రసంలో సిట్రులిన్ 0.17 శాతం ఉంటాయి. వీటితో పాటు ఎన్నో పోషకాలు ఉన్న ఈ పండు శరీరంలో ఉన్న అధిక వేడిని కూడా తగ్గిస్తుంది. అలాగే నీరసం, వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. ఈ పండు రసం కిడ్నీలో రాళ్లు గాల్స్టోన్స్, మధుమేహ వ్యాధి నియంత్రణకు ఎంతో దోహదపడతాయి. శరీరంలో ఉన్న సోడియాన్ని బయటకు పంపి విరేచనాలను తగ్గించేందుకు ఉపకరిస్తుంది.



**పండులో పోషకాలు పుష్కలం..!**
తేమ 92 గ్రాములు
ప్రోటీన్లు 1.0 గ్రాములు
కాల్షియం 7.0 గ్రాములు
పాస్పరస్ 7.0 గ్రాములు
విటమిన్ (ఎ) 599.60 యూనిట్లు
విటమిన్ (బి) 0. 05 మిల్లీ గ్రాములు
విటమిన్ (బి2) 0. 05 గ్రాములు
ఆస్కార్బిక్ యాసిడ్ 6 మిల్లీ గ్రాములు
నియాసిన్ 0.02మిల్లీ గ్రాములు
క్లోరిన్ 43.05 మిల్లీ గ్రాములు
మెగ్నీషియం 20 మిల్లీ గ్రాములు
కాఫర్ 0.04 మిల్లిగ్రాములు
కేలరీలు 17 శాతం

**జోరందుకున్న పుచ్చపండు అమ్మకాలు..!**
ఎండలు మండుతుండడంతో మార్కెట్లలో పుచ్చపండ్ల అమ్మకాలు జోరందుకున్నాయి.

# లక్ష్మణ ఫలం అందించే ప్రయోజనాలెన్నో..

నినాదం అవని 10

మీరు ఎప్పుడైనా లక్ష్మణ ఫలం గురించి విన్నారా..? ఈ పండు మన దేశంతోపాటు కరేబియన్ దీవులు, మధ్య అమెరికాలో ఎక్కువగా పండుతుంది. ఈ చెట్లు 6 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. ఆకుపచ్చ రంగులో హృదయం ఆకారంలో ఈ పండు ఉంటుంది. మీద ముళ్ల వంటి నిర్మాణాన్ని కలిగి ఉంటుంది. లక్ష్మణ ఫలం ఆకుపచ్చగా చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ పండు తీపి, పులుపు రుచులను కలిగి ఉంటుంది. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ కొందరు దీన్ని ఎంతో ఇష్టంగా తింటారు. లక్ష్మణ ఫలంలోనూ 119 రకాలకు చెందిన పండ్లు ఉన్నాయి. 100 గ్రాముల లక్ష్మణ ఫలాన్ని తింటే మనకు 81.2 గ్రాముల మేర నీరు లభిస్తుంది. 66 క్యాలరీల శక్తి లభిస్తుంది. చక్కెర 13.5 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, పిండి పదార్థాలు 16.8 గ్రాములు, ఫైబర్ 3.3 గ్రాములు లభిస్తాయి.

**పుష్కలంగా పోషకాలు..**
లక్ష్మణ ఫలాన్ని తింటే క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, విటమిన్ సి కూడా అధికంగానే లభిస్తాయి. అందువల్ల ఈ పండ్లను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ పండ్లలో అధిక శాతం నీరే ఉంటుంది. కనుక వేసవిలో ఈ పండ్లను



తింటే శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. లక్ష్మణ ఫలంలో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.


**జీర్ణ సమస్యలకు ఔషధం..**
లక్ష్మణ ఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశాయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అజీర్తి ఉండదు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. లక్ష్మణ ఫలంలో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలోని ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి దోహదం చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. లక్ష్మణ ఫలంలో ఉండే మెగ్నీషియం కండరాల నొప్పులను తగ్గిస్తుంది. వ్యాయామం చేసిన వారు, శారీరక శ్రమ చేసిన వారు ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పులు త్వరగా తగ్గుతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఉపశమనం లభిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**
లక్ష్మణ ఫలంలో ఉండే ఫాస్ఫరస్ ఎముకల సాంద్రతను పెంచుతుంది. దీని వల్ల వృద్ధాప్యంలో వచ్చే ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా నివారించవచ్చు.

## వంకాయలను తేలిగ్గా తీసుకుంటే ఎన్నో లాభాలను కోల్పోతారు..!

వంకాయలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇందులో అనేక రకాలు ఉంటాయి. పర్పుల్, తెలుపు,గ్రీన్ కలర్‌లలో వంకాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. వంకాయలతో ఏ కూర చేసినా సరే ఎంతో రుచిగా ఉంటుంది. వంకాయలతో పచ్చడి, టమాటా కూర, వేపుడు ఎక్కువగా చేస్తుంటారు. వంకాయల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల వంకాయలను తినడం వల్ల సుమారుగా 17.8 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. ప్రోటీన్లు 8 గ్రాములు, శాచురేటెడ్ కొవ్వులు 5.2 గ్రాములు, ఫైబర్ 4.9 గ్రాములు, కొవ్వు 27.5 గ్రాములు, కొలెస్ట్రాల్ 16 మిల్లీగ్రాములు, చక్కెరలు 11.4 గ్రాములు, ఐరన్ 6 మిల్లీగ్రాములు లభిస్తాయి.

**విటమిన్ ఎ అధికం..**
వంకాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. అలాగే క్యాల్షియం, సోడియం, పొటాషియం కూడా అధిక మొత్తంలో పొందవచ్చు. ప్లీహం వాపులకు గురైన వారు వంకాయలను తింటే ఎంతో ఫలితం ఉంటుంది. పచ్చి వంకాయ పేస్టుకి చక్కెర కలిపి ఉదయం తినాలి. దీంతో కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వంకాయ, టమాటా కలిపి తింటే అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. వంకాయను తినడం వల్ల గ్యాస్, అసిడిటీ, కఫం వంటి సమస్యలు తగ్గుతాయి. వంకాయను ఉడకబెట్టి తేనెతో



కలిపి ఉదయం, సాయంత్రం కాస్త తింటే నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది.

**సూప్ కూడా తాగవచ్చు..**
వంకాయ సూప్‌ను కూడా తయారు చేసి తీసుకోవచ్చు. ఇందులో ఇంగువ, వెల్లుల్లి వేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ సూప్‌ను తాగితే కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. షుగర్ ఉన్నవారు వంకాయలను తింటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. వంకాయల్లో ఉండే ఫైబర్ షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కొన్ని ఆఫ్రికా దేశాల వారు వంకాయలను ఫిట్స్ తగ్గించేందుకు వాడుతారు. వంకాయల నుంచి రసం తీసి తయారు చేసిన ఆయింట్ మెంట్లు, టించర్లు పైల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. వంకాయలను పేదవారి ప్రోటీన్ ఫుడ్‌గా చెప్పవచ్చు. వంకాయలను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి.

**వీరు తినకూడదు..**
అల్సర్ సమస్య ఉన్నవారు వంకాయలను తినకూడదు. గర్భిణీలు వంకాయలను తినడం మంచిది కాదు. తింటే అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడిరది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడిరది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ-స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్కెన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

# నమో భారత్ రైలులో ఉచిత ప్రయాణం

- ప్రయాణికులు చేయాల్సింది ఇదే..!

దేశంలో అత్యంత చౌకయిన ప్రయాణ సాధనాలలో రైలు ప్రథమస్థానంలో ఉంటుంది. దీని ద్వారా దేశంలోని అ?న్ని వైపులకు ప్రయాణం చేయవచ్చు. టిక్కెట్ ధర తక్కువ కావడంతో అందరూ దీనికే ప్రాధాన్యం ఇస్తారు. అలాగే సురక్షితంగా, వేగవంతంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం వివిధ రాయితీలు, సబ్సిడీలు ప్రకటించింది. అయితే ఇటీవల ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కూడా కల్పించింది. అది కూడా నమో భారత్ రైలులో నచ్చిన చోటుకు వెళ్లవచ్చు. రెగ్యులర్ గా రైళ్లలో ప్రయాణించేవారికి ఇది చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ ఉచిత ప్రయాణం చేయడం కోసం రూపొందించిన నిబంధనలను ఇప్పుడు తెలుసుకుందాం. నమో భారత్ రైలులో ప్రయాణించేవారు తమ లాయల్టీ పాయింట్లను రీడిమ్ చేసుకోవడం ద్వారా ఉచిత ప్రయాణం పొందవ?చ్చు. ఎన్‌సీఆర్‌టీసీ ఇటీవల ప్రవేశపెట్టిన లాయల్టీ పాయింట్ల ప్రోగ్రామ్ కింద ఈ అవకాశం లభిస్తుంది. నమో భారత్ యాప్ ద్వారా డిజిటల్ క్యూఆర్ టికెట్‌ను జనరేట్ చేసినప్పుడు, లేదా నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు (ఎన్‌సీఎంసీ)ను ఉపయోగించి ప్రయాణించినప్పుడు లాయల్టీ పాయింట్లు ప్రయాణికులకు లభిస్తాయి. నమో భారత్ రైలులో ప్రయాణం చేసేటప్పుడు ప్రతి రూపాయికి ఒక లాయల్టీ పాయింట్ అందిస్తారు. దాని విలువ రూ.పది పైసలు ఉంటుంది. అంటే ఒక్క రూపాయి అవ్వడానికి పది పాయింట్లు అవసరం. ఇలా 300 పాయింట్లు వచ్చిన తర్వాత ప్రయాణికుడు వాటిని ఉచిత ప్రయాణం కోసం రీడిమ్ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి ప్రయాణానికి రూ.వంద ఖర్చు చేస్తే, అతడికి రూ.10కి సమానమైన 100 పాయింట్లు అందుతాయి. అవన్నీ అతడి ఎన్‌సీఎంసీ ఖాతాలో జమ అవుతాయి. లాయల్టీ పాయింట్లను రీడిమ్ చేసుకోవడం ?ద్వారా ప్రయాణికులు తమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. వారు ఎంచుకున్న స్టేషన్ల మధ్య చార్జీ ప్రకారం పాయింట్లను తీసివేస్తారు. ఒక పాయింట్ విలువ పది పైసలు కాబట్టి, 300 పాయింట్లు



వచ్చాక మీ ఖాతాలో రూ.30 విలువైన లాయల్టీ పాయింట్లు ఉంటాయి. అప్పుడే వాటిని రీడిమ్ చేసుకోగలరు. అలాగే ఐదు ట్రిప్పులకు ఒకేసారి రీడిమ్ చేసుకునే నిబంధన కూడా అమల్లో ఉంది. ఈ ట్రిప్పులు ఏడు రోజుల పాటు చెల్లుబాటులో ఉంటాయి. ముందుగా యాప్‌ను తెరవాలి. కింద కనిపించే అకౌంట్ సెక్షన్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఖాతా విభాగంలోని లాయల్టీ పాయింట్లను ఎంపిక చేసుకోవాలి. దానిపై క్లిక్ చేయగానే మీకు ఎ?న్ని పాయింట్లు ఉన్నాయో కనిపిస్తాయి. ఆ పేజీలోని రీడిమ్ చేసుకునే ఆప్షన్ కూడా కనిపిస్తుంది. వెంటనే దానిపై క్లిక్ చేయాలి.
అనంతరం మీకు నమో భారత్ ఎంపిక కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుని, మీరు ఎక్కడి నుంచి ఎక్కడకు ప్రయాణిస్తారో ఎంచుకోవాలి. ఆ రెండు స్టేషన్ల మధ్య చార్జీ మీకు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసుకోవాలి.
లాయల్టీ పాయిం?ట్లను ఉపయోగించుకునే ఆప్షన్‌లోకి వెళితే సరిపోతుంది. కొత్తగా నమో భారత్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారికి 500 లాయల్టీ పాయింట్లు ఉచితంగా ఇస్తారు.

# బిగినింగ్‌లోనే బిగ్గెస్ట్ షాక్

**- భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు**

బిగినింగ్‌లోనే బిగ్గెస్ట్ షాక్ తగిలింది. కొత్త ఆర్థిక సంవత్సరం భారీ నష్టాలతో మొదలైంది. స్టాక్‌మార్కెట్ల భారీ పతనంతో లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఊడ్చిపెట్టుకుపోయింది. ఆరంభంలోనే ఎందుకింత నష్టం...? మార్కెట్ సెంటిమెంట్‌ను అమెరికా టారిఫ్ భయాలు దెబ్బతీశాయా..? ఫుల్ డీటేల్స్ తెలుసుకుందాం పదండి...
ఇండియన్ స్టాక్ మార్కెట్స్‌లో భూకంపం వచ్చింది. ఏప్రిల్ మాసం ఆరంభంలోనే భారీ నష్టాలను మోసుకొచ్చింది. ఇవాళ ఒడిదొడుకులతో మొదలైన




బెంచ్ మార్క్ సూచీలు సమయం గడిచేకొద్ది భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. టోటల్‌గా మార్కెట్స్ ముగిసే సమయానికి 1390 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ షాక్ ఇస్తే%ా% 353 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ తీవ్ర నిరాశకు గురిచేసింది. మొత్తంగా ఏప్రిల్ ఫస్ట్%ా% బిగ్గెస్ట్ లాస్‌ను తెచ్చి పెట్టింది. ఫలితంగా లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.12 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3160 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రేపు తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి .దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చన అంచనాలతో ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఫలితంగా భారీ స్టాక్స్ మార్కెట్స్ భారీగా నష్టపోయాయి.



# వాట్సాప్‌లో మరో సూపర్ ఫీచర్

**- ఐఫోన్ వినియోగదారులకు పండగే..!**

ప్రముఖ మెసేజింగ్ యాప్ అయిన వాట్సాప్ కు ఎంతో ఆదరణ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు దీన్ని ఉపయోగిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి వాట్సాప్ యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుంది. యాప్ లో ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్లు చేస్తోంది. దీనిలో భాగంగా ఇటీవల ఐఫోన్ యూజర్ల కోసం కొత్త ఫీచర్ ను తీసుకువచ్చింది. వారందరూ కాల్స్, మెసేజ్ ల కోసం వాట్సాప్ ను డిఫాల్ట్ యాప్ గా సెట్ చేసుకోవచ్చు. దీని వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం. కొత్త ఫీచర్ ద్వారా ఐఫోన్ యూజర్లు వేర్వేరు యాప్ లకు మారాల్సిన అవసరం ఉండదు. వాట్సాప్ నుంచి నేరుగా కాల్స్ చేసుకునే వీలుంటుంది. అలాగే మెసేజ్ లు కూడా పంపుకోవచ్చు. లేటెస్ట్ ఐఓఎస్ 18.2 అప్ డేట్ తో కాల్స్ చేసేటప్పుడు, మెసేజ్ లు పంపేటప్పుడు డిఫాల్ట్ ఫోన్ లేదా మెసేసింగ్ యాప్ కు బదులు వాట్సాప్ ను ఓపెన్ చేయవచ్చు. బ్రౌజింగ్ తో పాటు ఇ-మెయిల్ పంపేందుకు ఉపయోగించుకోవచ్చు. ఆపిల్ ఐఫోన్ లో డిఫాల్ట్ కాలింగ్, టెస్టింగ్ యాప్ గా వాట్సాప్ ను సెట్టింగ్ చేసుకోవడం వల్ల పలు ప్రయోజనాలు కలుగుతాయి. మీ కాంటాక్ట్ ల్లోని, ఇతర యాప్ ఫోన్ నంబర్ నొక్కడం వల్ల ఆపిల్ ఫోన్, మెసేజెస్ యాప్ కు బదులుగా వాట్సాప్ వెంటనే ఓపెన్ అవుతుంది. అదనపు దశలు లేకుండా వాట్సాప్ నుంచి నేరుగా కాల్స్ చేసుకోవడంతో పాటు సందేశాలు పంపవచ్చు. కమ్యూనికేషన్ కోసం వాట్సాప్ ను ఎక్కువగా వినియోగించే వారికి చాలా ఉపయోగంగా ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్ కొందరు బీటా టెస్టర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మీరు టెస్ట్ ఫైట్ బీటా ప్రోగ్రామ్ లో భాగమైతే, ఇప్పటికే మీ వాట్సాప్ సెట్టింగ్ లలో ఈ ఫీచర్ కనిపిస్తుంది. కొత్త ఫీచర్ ను యాక్టివేట్ చేసుకోవడం చాలా సులభం. ముందుగా యాప్ స్టోర్ నుంచి వాట్సాప్ లేటెస్ట్ వెర్షన్ ను అప్ డేట్ చేయాలి. ఐఫోన్ లో సెట్టింగ్, యాప్స్, డిఫాల్ట్ యాప్ లకు వెళ్లాలి. కాల్స్, మెసేజ్ ల డిఫాల్ట్ గా వాట్సాప్ ను ఎంపిక చేసుకోవాలి. సెట్ చేసిన తర్వాత కాంటాక్ట్ నంబర్, మెసేజ్ బటన్ ను ట్యాప్ చేయాలి. తద్వారా బిల్ట్ ఇన్ యాప్ లకు బదులుగా ఆటోమేటిక్ గా వాట్సాప్ ను ఓపెన్ చేయవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది వాట్సాప్ ను వినియోగించడానికి అనేక కారణాలు ఉన్నాయి. దీన్ని వ్యక్తిగత చాట్ లు, గ్రూప్ సంభాషణలు, వ్యాపార అవసరాల కోసం క్షూడా వాడుకోవచ్చు. అలాగే సమయం చాలా ఆదా అవుతుంది. ఎండ్ టు ఎండ్ ఎన్ క్రిప్షన్ కారణంగా కాల్స్, మెసేజ్ లు ప్రైవేటుగా ఉంటాయి. అంతర్జాతీయ కాల్స్ ను ఉచితంగా చేసుకోవచ్చు. ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లను చాలా సురక్షితంగా పంపుకోవచ్చు.

## భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేయాలి

### - కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఇరికి మహేష్




**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 01, నినాదం న్యూస్.:** ఏపిల్ 01 1935 రోజున రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు అయి నేటికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా "రూపాయి సమస్య -దాని మూలం -దాని పరిష్కారం " అనే గ్రంథం ద్వారా హిల్లన్ యంగ్ కమీషన్ రాయల్ కమీషన్ సిఫార్సులను ఆధారంగా ఆనాడు రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేయబడింది. రిజర్వ్ బ్యాంక్ రూప శిల్పి రిజర్వ్ బ్యాంకు పుట్టుకకు కారణం అయిన అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రణ చేసి ఆయన ఈ దేశం ప్రజల కోసం చేసిన కృషిని నేటి యవతరంకి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం ప్రభుత్వం ని డిమాండ్ చేస్తూ కేంద్ర తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.మడిపల్లి సాగర్, సకినల అరుణ్, వెంకటస్వామి, శేఖర్, కిశోర్ కుమార్, చాట్ల విగ్నేష్, రాజ్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### -క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు డి.సి.పి.



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 0 1(నినాదం న్యూస్) :** శాంతి భద్రత పరిరక్షణలో రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని,పెద్దపల్లి డి.సి.పి, పి.కరుణాకర్ కోరారు. పెద్ద పల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ నందు ఉన్న రౌడీ షీటర్లకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా రౌడీ షీటర్ల పేర్లు వారికి సంబంధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి.సి.పి,కరుణాకర్ మాట్లాడుతూ,రౌడీ షీటర్లు క్రిమినల్ కేసుల్లో తలదూరిస్తే చట్టప రమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏ.సి.పి.జి. కృష్ణ,పెద్దపల్లి సీఐ, కె.ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి ఎస్సైలు,జె. లక్ష్మణ్ రావు,మల్లేశం,ధర్మారం ఎస్సై, ఎస్.లక్ష్మణ్,బసంత్ నగర్ ఎస్సై,ఆర్, స్వామి లు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

### -ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి

### -ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక పిలుపు



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** ఆదివాసీలపై జరుగుతున్న దా డులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా,పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రోజున ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న,జిన్నాం ప్రసాద్,గుమ్మడి కొమురయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్,రామిళ్ల బాపు,శ్రీపతి రాజగోపాల్ లు మాట్లాడుతూ, ఆదివాసీలకు అన్ని ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష, పౌర, ప్రజాస్వామిక, వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అడవులలోని కొల్లాది సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్ట దానికి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అందులో బాగాంగానే చిన్న పసి గుడ్డు మొదలుకొని పండు ముసలీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సి.పి.ఐ. ఎం.ఎల్,మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, అసంఘటిత కార్మిక సంఘం బాపన్న , రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలు _రు సదానందం,ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం,కొంతం రాజు,రైతు సంఘం నాయకులు ఎరుకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాతా శిశు

## ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు



**మంథని టౌన్ ఏప్రిల్ 01 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోని ప్రభు త్వ మాతాశిశు ఆసుపత్రిలో మరింత మెరుగైన స్త్రీ వైద్య సేవలు అందించ బడతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. అందుకోసం పట్టణం లోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి నూతనంగా గైనకాలజిస్ట్ డాక్టర్ బి.సోని ని కాంట్రాక్టు ప్రాతిపదికన నియామకం చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని మంథని పరిసర ప్రాంతాలలోని మహిళలు,గర్భిణీ స్త్రీలు ఈ సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే విధినిర్వాహణలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

## ఆదివారహ స్వామిని దర్శించుకున్న మనాలి ఠాకూర్!



**గోదావరిఖని ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** మంథని నియోజకవర్గంలోని కమాన్పూర్ మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వారహా స్వామి దేవస్థా నాన్ని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించా రు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ,శ్రీ ఆదివారహా స్వామి దేవస్థానం ఎంతో పవిత్రత కలిగిన ప్రాచీన దేవాలయాలలో ఒకటి. ఇక్కడికి విచ్చేసి స్వామివారి ఆశీర్వాదాలను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన ప్రాంత అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలి అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమాన్పూర్ మండలంలోని పలువురు ప్రముఖులు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చెన్నూర్, మార్చ్ 31 (నినాదం న్యూస్) :** చెన్నూర్ పట్టణంలో సోమ వారం రంజాన్ పండగ వేడు కలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని జలాల్ పెట్రోల్ బంక్ సమీపంలో గల ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులను ఆత్మీయ పలకరింపు, ఆలింగనాల మధ్య ఆనందంగా రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వివేక్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈద్గా వద్ద చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు...

# ప్రకృతిని నాశనం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీకి చరమ గీతం పాడుతాం
- బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ హెచ్చరిక



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్)** హైదరాబాద్ పశ్చిమ కంఠమైన గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రకృతి, హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆరాచకానికి ఒడికట్టాడని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ లోని 400 ఎకరాల బయోడైవర్సిటీ స్థలాన్ని అమ్మాలని చూస్తున్నారని, తప్పుని ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పోలీసుల చేత దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్డోజర్లు పెట్టి వారి ఇండ్లను కూలగొట్టి లగచర్లలో రైతుల భూములను అక్రమంగా లాక్కొని యూనివర్సిటీ భూమిని అమ్మాలని చూడడం దుర్మార్గమని అన్నారు. యూనివర్సిటీ భూములను విద్యార్థులు, ప్రజలు కలిసి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ నాయకులు కావలి భాను ప్రకాష్, శివ యాదవ్, కార్తీక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సురేష్, మోహన్ యాదవ్, గొర్ల ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ మహేశ్వర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జోయబ్ హుస్సేన్, మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము, సూగూరు రామస్వామి, విజయ్, ఏర్పుల మహేష్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం

# చారిత్రాత్మక పథకం

### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హు లైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలంలో గల చౌక ధరల దుకాణాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ మెజారిటీ క్రెడిట్ కేంద్రానిదే



**ఎల్కతుర్తి, నినాదం న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ విషయంలో క్రెడిట్ అంత కేంద్రానిదే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మరి సన్న బియ్యం విషయంలో ఎవరి క్రెడిట్ ఎంత అనేది కేంద్రం ఎంత ఖర్చు చేస్తుంది అనే విషయాన్ని ప్రజలకు ఎందుకు మీరు చెప్పడం లేదనిన్నారు సొమ్ము ఒకడిది సోకొకరిది ల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ముందు తమ కాంగ్రెస్ పార్టీ నాయకుల పెక్సీలు పెట్టి గ్రామంలోని తమ పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలచే పంపిణీ జరపడం ప్రభుత్వానికి సిగ్గుచేటు సన్న బియ్యం పంపిన పథకంలో ఒక కిలో బియ్యం కు 40 రూపాయల ఖర్చు కేంద్రం భరించగా పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతుంది పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది రాష్ట్రం ఎంత ఇస్తుందని విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అసలు కరోనా నుండి కేంద్ర ప్రభుత్వమే గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలకు అన్ని విధాల సహకారంతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వచ్చేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడం జరిగిందని మర్చిపోవద్దు కనీసం రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్ ఫోటోలు పెట్టకపోగా రాజకీయ కోణంలో రేషన్ షాప్ లో వారి పార్టీ కి సంబంధించిన వ్యక్తులచే బియ్యం పంపిణీ చేయడాన్ని గమనిస్తూ జిల్లా కలెక్టర్ గారు కచ్చితంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన కచ్చితంగా నిలదీస్తాం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం తక్షణమే రేషన్ షాపులో ప్రధానమంత్రి మోడీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోలు పెట్టాలని భారతీయ జనతా పార్టీ ఎలుకతుర్తి మండలం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ %హదీజ% మోర్చా రాష్ట్ర కార్యదర్శి.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య . ముశ్కే వెంకటేష్ యాదవ్. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. చిదురల వెంకటేష్.నాంపల్లి అశోక్. కోడం రమేష్. ఎర్రగొల్ల రాజు ..తోట మల్లయ్య .అల్లి కుమారస్వామి .ఠాగూర్ శ్యాంసింగ్. వేల్పుల శ్రీనివాస్.బొక్కలపాటి కుమార్. తదితరులు పాల్గొన్నారు

## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు




**సుల్తానాబాద్,ఏప్రిల్ 0 1 (నినాదం న్యూస్):** ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఎంతగా నో దోహదపడతాయని సుల్తానాబాద్ సీఐ సు బ్బారెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ కేం ద్రంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆ ధ్వర్యంలో లయన్ వలస నీలయ్య తల్లిదండ్రులు వలస కాంతమ్మ-వీరేశం ల జ్ఞాపకార్థం చలివేంద్రా న్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి హాజరై చ లివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ఎండాకా లం మంచినీరు చాలా ముఖ్యమైనదని, నీరు ఎ క్కువగా సేవించని వారికి వడదెబ్బ తగిలే ప్రమా దం ఉందని, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ వారిని అభినందిస్తు న్నామని అన్నారు. వల్స నీలయ్య మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆ ధ్వ ర్యంలో గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూ డా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ ప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుం ది కాబట్టి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడ కుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిం దని, త్వరలో తెలంగాణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని అ న్నారు. క్లబ్ అధ్యక్షులు మాటే టి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో- ఆర్డినేటర్ వ లస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి స భ్యులు పెరుమండ్ల హర్ష చక్రవర్తి, దావల్ల నరేం దర్, ఆడెపు సదానందం,ఆర్టీసీ సిబ్బంది, ప్రయా ణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయంలో లక్ష్మి పూజ



**8 ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్.01, నినాదం న్యూస్.:** నూతన ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆర్జీ2 ఏరియా జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో ఏకౌంట్స్ సెక్షన్ లో లక్ష్మి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు శ్రీ జగనాథఆచార్యులు శాస్త్రోత్తంగా లక్ష్మి దేవి పూజా నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఉత్పత్తి లక్ష్యాలు సాధించి సంస్థకు మంచి లాభాలు ఆర్జించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య కోరుకున్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, నాయకులు అన్నారావ్ జీఎం ఆఫీస్ ఫైనాన్స్ విభాగం అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్జీ -2 ఏరియాలో 99 శాతం బొగ్గు ఉత్పత్తి




**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 01, నినాదం న్యూస్:** ఆర్జీ2 ఏరియా సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియ జేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 2024 -25 ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 98,70,000 టన్నులకు గాను 97,77,937 టన్నులు (99%) మరియు ఓబీ వెలికితీతలో 6,03,48,000 క్యుబిక్ మీటర్లగాను4,55,70,002 క్యూభిక్ మీటర్లతో 76 % ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 86,73,922 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరములో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఏరియాలో ఉద్యోగుల మరియు పరిసర గ్రామాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర మరియు ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయన చూపు సజీవం..!

### -నేత్రదానం చేసి ఇద్దరికి చూపు



**గోదావరిఖని ఏప్రిల్ 01 (నినాదం న్యూస్) :** రామగుండం మండలం లిం గాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, వ్యవసాయ కూలీ తోట రాజయ్య (62) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందా డు. ఆయన నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించవచ్చని, మృతుని కుటుంబానికి... బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి-పోశం దంపతులు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు రాజయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు చొరవ తీసుకొని, సకాలంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ పి.ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి అంగీకారం తెలిపి ముందుకు వచ్చిన మృతిని కుమారుడు సాగర్, కోడలు నిరోషా, కూతురు స్వరూప, అల్లుడు ప్రభాకర్ తోపాటు నేత్రదానం చేయించేలా కుటుంబ సభ్యులను ఒప్పించిన బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి-పోషంను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ తదితరులు అభినందించారు.

# 17, 18 డివిజన్‌లలో పర్యటించిన మనాలి ఠాకూర్



**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 01, నినాదం న్యూస్ :** రామగుండం, 8వ కాలనీ, 18,17వ డివిజన్ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ 8వ కాలనీ 17, 18 వ డివిజన్‌లోని మహిళలను కలిసి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, మహిళల కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువుల పై అలాగే వారు, ఎదుర్కొంటున్న సమస్యలు మొదలైన అంశాలపై విస్తృ తంగా చర్చించారు. ప్రత్యేకంగా, బాలికల విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు మనాలి ఠాకూర్ సూచనలు చేశారు. చదువు అభివృద్ధికి ఉన్న ప్రభుత్వ పథకాల గురించి వివరంగా తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్స హించాలని సూచిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే, డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యల గురించి స్థానికులతో చర్చించారు. ప్రజల అభ్యర్థనల మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఆ యన చేస్తున్న కృషిని మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి,గుండేటి రాజేష్,జక్కుల దామోదర్, దేవనపల్లి చక్రపాణి,మార్క రాజు, బండారి సునీత,అఫ్సర్, కిషన్ నాయక్,రాజేశంకార్యకర్తలు, స్థానిక మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఎల్లప్పుడూ వారి శ్రేయస్సు కోసమే పాటుపడతామని మనాలి ఠాకూర్ తెలిపారు.

## పేదలు మెచ్చిన సన్నబియ్యం పంపిణీ

**చెన్నూరు, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** తెలంగాణలో సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సందర్భంగా..చెన్నూరు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలు రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభోత్సవం కార్యక్రమంలో.పాల్గొన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే తెలంగాణని కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పు కోవచ్చని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు కడుపునిండా తిండి పెడుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆయంలో పోసిన రేషన్ బియ్యం ప్రజలు తినలేక బీఆర్ఎస్ నాయ కులకే అమ్ముకున్నారని, పేద ప్రజల దగ్గర బి ఆర్ ఎస్ నాయకులు తక్కువ రేటుకు తీసుకుని రేషన్ బియ్యాన్ని ఎక్కువ రేటుకు అమ్మి సొమ్ము చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపులో సన్న బియ్యం పోయడం వలన రేషన్ బియ్యం పక్కతోవ పట్టకుండా అరికట్టిందని అన్నారు.

## లబ్ధిదారులు సన్న బియ్యం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో డీలర్ షాప్ సెంటర్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు ఉపయోగపడే పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి అనంతగిరి మండల కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదల సంక్షేమమే..
# ప్రభుత్వ లక్ష్యం

- రేషన్‌బియ్యం పక్కదారి పడితే కఠినచర్యలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో లాఛనంగా ప్రారంభం



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** నిరుపేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తి రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం లబ్ధిదారులు, రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా..

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ప్రజలు విన్నవిత్తుల సమస్యలపై ఎమ్మెల్సీ శంభురాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# చెరువులో పేరుకుపోయిన చెత్త

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

**చేవెళ్ల, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):** చెరువులో పేరుకుపోయిన చెత్తతో దుర్వాసనతో వ్యాపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేవెళ్ల నియోజవర్గం శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఉన్న వీరన్న చెరువు రోజు రోజుకు చెత్తలామారిపోతుంది. వీరన్న చెరువు గ్రామ నడి మధ్యలో ఉండడంతో చుట్టుపక్కల ఉండే ప్రజలు చెత్తను తీసుకువచ్చి చెరువులోనే వేస్తున్నారు. అలా వేయడం వలన మంచినీరు కాస్త మురికి నీరుగా మారిపోయి చెరువు దుర్వాసనతో వివిధ రకాల పాములతో, వివిధ రకాల చెట్లు మొలకెత్తి చెరువు కనిపించకుండామూసుకుపోయింది. చెరువులో కొంత భాగం మూసేసి గ్రామానికి ఉపయోగపడేలా మార్కెట్ యార్డ్ ను నిర్మించారు. మార్కెట్ యార్డ్ నిర్మించినా ఫలితం లేకుండా పోయింది. చెరువు చుట్టూ ఉన్న చెరువు కట్టపై గ్రామంలో పనిచేసే వివిధ పనివారికి షటర్లు ఏర్పాటు చేసారు, దాని వలన కూడా కొంత నష్టమే జరుగుతుంది. చెరువు పక్కనే ప్రజల ఇండ్లు ఉండడంతో వివిధ రకాల భయాందోళనలకు దుర్వాసనకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో వీరన్న చెరువు ఈ పరిస్థితికి చేరుకున్నా ఇరిగేషన్ అధికారులు ఏ ఒక్కరోజు వచ్చి తనిఖీ చేసింది లేదు. వారు పట్టించుకోకపోవడంతోనే వీరన్న చెరువుకు ఈ పరిస్థితి వచ్చింది. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి వీరన్న చెరువుపై పనులు చేపట్టి చెరువు పునరుద్ధీకరణ చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## పోలీసుస్టేషన్లను
# ఆకస్మిక తనిఖీచేసిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్ మరియు మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్‌స్టేషన్‌లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసు కున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మరియు మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి..
# ఎమ్మెల్యేకు ఆహ్వానం

- ఆహ్వానపత్రిక అందజేసిన నర్ల సురేష్



**అల్వాల్, ఏప్రిల్ 1( నినాదం న్యూస్):** ఈ నెల 6న ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని మచ్చ బొల్లారంలో సురేష్ సేవా సమితి శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి హాజరుకావాలని కోరారు. గత 22 సంవత్సరముల నుండి నార్ల సురేష్ సేవా సమితి వారు నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణము నిర్వహిస్తున్నారు. ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ మాట్లాడుతూ ఈ కళ్యాణ ఆధ్యాత్మిక కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచి ప్రజలను ధర్మ మార్గం వైపు నడిపించడమే మా యొక్క ధ్యేయం ఒక మనిషి ఎలా ఉండాలి ఒక కుటుంబం ఎలా ఉండాలి ఒక రాజు ఎలా ఉండాలి ఒక రాజ్యం ఎలా ఉండాలి అని చూపించిన ఏకపత్నివృతుడు మన శ్రీరామ రాముడు అందుకే రాముడు జగతికి ఆదర్శవంతుడైనాడు నార్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీరాములు, ధనరాజ్, దశరథ్, రాజు, శంకర్ రెడ్డి, నర్సింగ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



# అందాలతో.. సెగలు

ఆర్ఎక్స్ 100 సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న చిన్నది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో ఎప్పుడూ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షార్ట్ డ్రెస్‌లో తన గ్లామర్‌తో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. డెమిన్ క్లాత్‌తో తయారు చేసిన ఈ డ్రెస్‌లో ఈ అమ్మడు చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆర్ ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ తన గ్లామర్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. పాయల్ రాజ్ పుత్ మొదటి సినిమా మంచి గుర్తింపు తెచ్చినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. ఆర్ ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ డిస్కో రాజా, వెంకీ మామా, అనగనగా ఓ అతిథి, పకపా. మాయాపేటిక,మంగళ వారం వంటి సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో మంగళవారం మూవీతో మరోసారి ఈ అమ్మడుకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో పాయల్ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ ఎప్పుడూ తన వరస ఫొటో షూట్ తో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ నటి, డెమిన్ క్లాత్ తో తయారు చేసిన సింగిల్ పీస్ షాట్ ధరించి తన అందాలతో మత్తెక్కిస్తుంది. డిఫరెంట్ ఫోజులతో ఉన్న ఈ ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# శోభితకు బంపరాఫర్

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



## ధనుష్ డైరెక్టర్‌లో
# రామ్‌చరణ్.?

దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ధనుష్. నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. హిట్లు, ప్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ హీరోకు విపరీతమైన ఫ్యాన్ పాలోయింగ్ ఉంది. అలాగే హిందీలోనూ పలు సినిమాలతో అలరించాడు ధనుష్. తుళ్లువతో ఇలామై సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన ధనుష్.. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు. హీరోగానే కాకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు తమిళంలో వరుస సినిమాల్లో నటించిన ధనుష్.. ఇటీవలే సార్ సినిమాతో నేరుగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో దర్శకుడిగా మరో సక్సెస్ అందుకున్నాడు. తాజాగా మరో సినిమాను రూపొందించేందుకు సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తుంది. జాబిలమ్మా నీకు అంత కోపమా సినిమా తర్వాత ధనుష్, అజిత్ హీరోగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీని గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ధనుష్ కొత్త సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ధనుష్ తెరకెక్కించే కొత్త సినిమాలో హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నట్లు టాక్. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు రామ్ చరణ్. ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన చరణ్.. ప్రస్తుతం పెద్ది చిత్రంలో నటిస్తున్నాడు. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ధనుష్ దర్శకత్వంలో చరణ్ నటించనున్న సినిమాపై క్యూరియాసిటి నెలకొంది. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా గురించి త్వరలోనే అప్డేట్స్ రానున్నాయట. ప్రస్తుతం ధనుష్ కుబేర, ఇడ్లీ కడై చిత్రాల్లో నటిస్తున్నాడు. అలాగే 'తేరే ఇషాక్ మైన్' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో కృతి సనన్ ప్రధాన పాత్రలో నటిస్తుంది.



# దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి

*- నాగవంశీ*



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్ల్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్ట్‌లతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకొచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741